


TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 65 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 17 అక్టోబర్ 2026 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326




## పిల్లల సోషల్ మీడియా భద్రత

- సోషల్ మీడియా ముప్పు నుంచి పిల్లల రక్షణపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు
- పటిష్ఠమైన నియంత్రణ, వయసు నిర్ధారణ ఉండాలని కోరిన పిటిషనర్లు
- ప్రస్తుత చట్టాలు సరిపోవని, పిల్లలపై తీవ్ర ప్రభావం పడుతోందని పిటిషన్‌లో వెల్లడి
- ఆన్‌లైన్ వేధింపులు, మానసిక ఆరోగ్యంపై పిటిషనర్ల ఆందోళన
- తదుపరి విచారణను డిసెంబర్ 3వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం

## రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం



- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపణ
- పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ
- 2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య

# అన్ని విధాలుగా సహకారం



- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానం
- తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ..
- సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ
- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ - మిగతా3లో



## కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్షం ఏర్పాటు చేయండి

- కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్
- ఆగస్టు 13న వర్షాకాల సమావేశాలను నిరవధికంగా వాయిదా వేసి ఇప్పటికే 64 రోజులు గడిచినా, పార్లమెంట్ ఉభయ సభలను ఇంకా వాయిదా వేయలేదు



## ఇది ప్రభుత్వాన్ని మార్చే కుట్ర

- బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్
- అభిజీత్ దీప్కే, నేహా బోరాను కస్టడీలోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు
- విదేశీ శక్తులతో దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారు
- ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజా తీర్పుతో వస్తుందని వ్యాఖ్య



## బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్ కుట్ర

- రాహుల్‌పై రాజ్‌నాథ్ సంచలన ఆరోపణలు
- భారత్‌లో బంగ్లాదేశ్ తరహా పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రాజ్‌నాథ్ ఆరోపణ
- ప్రజాస్వామ్యం పేరుతో దేశంలో అరాచకం సృష్టించాలని చూస్తోందని విమర్శ
- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలపై రక్షణ మంత్రి తీవ్ర వ్యాఖ్యలు
- అధికారం కోసమే రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపణ
- ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు

# ఎల్‌నినోతో ఆహార కొరత ముప్పు!

- ప్రతి గింజనూ కాపాడుకోవాలంటున్న నిపుణులు
- రాష్ట్రంలో వరి సాగులో అగ్రస్థానంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉంటుంది
- తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా అక్కడ ఉత్పత్తి తగ్గింది.
- ఎల్‌నినో కారణంగా తగ్గుతున్న బియ్యం ఉత్పత్తి



హైదరాబాద్

మానవ మనుగడకు గాలి, నీరు ఎంత అవసరమో, ఆహారం కూడా అంతే అవసరం. ఎల్?నినో ప్రభావంతో రాష్ట్రంలో ఈ కీలక వనరుకు కొరత ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ప్రధానంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇప్పటికే వర్షపాతం తీవ్రంగా లోపించడం వల్ల లక్షలాది ఎకరాల్లో పంట సాగు తగ్గింది. దీని ఫలితంగా రాష్ట్రంలోనే వరి సాగులో అగ్రస్థానంలో ఉండే ఈ ప్రాంతంలో ఇప్పుడు బియ్యం కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిస్థితుల దృష్ట్యా ఆహార ధాన్యాలను వృథా చేయకుండా వాటిని సురక్షితమైన పద్ధతుల్లో నిల్వ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా అక్టోబర్ 16న 'ప్రపంచ ఆహార దినోత్సవం' - మిగతా3లో



## అయోమయంలో భారత విదేశాంగ అధికారులు

- మోదీ కోరుకుంటే నేనే వివరిస్తా
- అమెరికా మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- రూబియో ముంబయిలో భారత అధికారులతో సమావేశం
- కానున్న నేపథ్యంలో విదేశాంగ శాఖలోనే గందరగోళం నెలకొంది

# పిల్లల సోషల్ మీడియా భద్రత



సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల వల్ల పిల్లలు ఎదుర్కొంటున్న ప్రమాదాల నుంచి వారిని రక్షించేందుకు సమగ్రమైన, పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందించింది. ఈ విషయంపై ఈరోజు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. 'ది ఎమరాల్డ్ హైట్స్ ఇంటర్నేషనల్ స్కూల్', దాని డైరెక్టర్ సిద్ధార్థ్ సింగ్ గిర్నార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. సోషల్ మీడియా వాడకానికి కనీస వయసు నిబంధనలు, ఆన్‌లైన్ వేధింపుల నుంచి రక్షణ కల్పించే మార్గదర్శకాలు రూపొందించాలని వారు తమ పిటిషన్‌లో కోరారు. కేంద్ర ప్రభుత్వం, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, న్యాయ మంత్రిత్వ శాఖ, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే ఇలాంటి అంశంపై పెండింగ్‌లో ఉన్న మరో కేసుతో ఈ పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది. ప్రస్తుతం చాలా సోషల్ మీడియా సంస్థలు 13 ఏళ్ల కనీస వయసును స్వీయ-ధృవీకరణ పద్ధతిలో అమలు చేస్తున్నాయని, ఇది భారతీయ చట్టాల ప్రకారం పిల్లలకు లభించాల్సిన రక్షణకు సరిపోదని పిటిషనర్లు వాదించారు. 2023 నాటి డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం 18 ఏళ్లలోపు ప్రతి ఒక్కరినీ 'పిల్లలు'గా పరిగణిస్తారని, వారికి అదనపు రక్షణ కల్పించాలని గుర్తుచేశారు. తల్లిదండ్రుల ధృవీకరణతో కూడిన అనుమతి, వారి ప్రవర్తనను ట్రాక్ చేయకుండా ఉండటం, లక్షిత ప్రకటనలపై పరిమితులు వంటివి ఇందులో ఉన్నాయని పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతమున్న చట్టాలు అసంపూర్తిగా ఉన్నాయని, పిల్లల భద్రతకు సంబంధించి వయసు నిర్ధారణ, తల్లిదండ్రుల ప్రమేయం, సోషల్ మీడియా సంస్థల జవాబుదారీతనంపై స్పష్టమైన విధానం లేదని పిటిషన్‌లో ఆరోపించారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు సైబర్‌బుల్లీయింగ్, వేధింపులు, హానికర కంటెంట్, అపరిచితుల నుంచి ప్రమాదకర పరిచయాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక వినియోగం వల్ల నిద్రలేమి, ఏకాగ్రత తగ్గడం, ఆందోళన, ఆత్మన్యూనత, చదువుపై శ్రద్ధ తగ్గడం వంటి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పిల్లల ఖాతాలకు తప్పనిసరి ప్రైవసీ సెట్టింగ్‌లు, వయసుకు తగిన యాక్సెస్, హానికర కంటెంట్‌పై ఆంక్షలు విధించేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్లు సుప్రీంకోర్టును అభ్యర్థించారు.

# కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్షం ఏర్పాటు చేయండి



కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదనలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. కొత్త బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరిపై ఖర్గే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గతంలో చేసిన విధంగా రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో బలవంతంగా ఆమోదింపజేసుకునే ప్రయత్నం మరోసారి చేయొద్దని ప్రధానిని కోరారు. ఆగస్టు 13న వర్షాకాల సమావేశాలను నిరవధికంగా వాయిదా వేసి ఇప్పటికే 64 రోజులు గడిచినా, పార్లమెంట్ ఉభయ సభలను ఇంకా వాయిదా వేయలేదని లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం కోసం ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయనుందని వార్తలు వెలువడిన నేపథ్యంలో ఖర్గే లేఖ రాసినట్లు తెలుస్తోంది. "డీలిమిటేషన్‌పై ఏ రాజ్యాంగ సవరణ బిల్లునైనా తీసుకురావడానికి ముందు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేను మీకు ఏప్రిల్ 11న మొదటిసారిగా లేఖ రాశాను. కానీ, మీరు అలా చేయలేదు. ఆ తర్వాత ఏప్రిల్ 14న అర్ధరాత్రి దాటిన తర్వాత మీరు బిల్లులను బయటపెట్టి ఏప్రిల్ 16న ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 17న లోక్‌సభలో డీలిమిటేషన్‌పై రాజ్యాంగ సవరణ బిల్లుకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీని సాధించడంలో ప్రభుత్వం విఫలమైంది. ఆ తర్వాత జూలై 16, ఆగస్టు 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ మళ్లీ లేఖ రాశాను. ఇప్పుడు నేను నాల్గోసారి ఇలా రాస్తున్నాను. పార్లమెంటులో డీలిమిటేషన్‌పై కొత్త ప్రతిపాదనలను ఖరారు చేయడానికి ముందు వాటిపై సవివరంగా చర్చించడానికి దయచేసి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయండి. అన్ని రాజకీయ పార్టీలకు తమలో తాము, ఒకరితో మరొకరు, ఇతర భాగస్వాములందరితో చర్చించుకోవడానికి తగినంత సమయం ఉండాలి. గతంలో మీరు చేసినట్లుగా రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో బలవంతంగా ఆమోదింపజేయడానికి మళ్లీ ప్రయత్నించవద్దు."

**నెలాఖరులో బిల్లులు పెట్టే అవకాశం**

ఇదిలా ఉండగా, ఈ నెలాఖరులో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుల ఆమోదం కోసం ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై అనేక వార్తలు వెలువడుతున్నా, అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అటు నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లులను వర్షాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావించింది. అయితే, నీట్ పరీక్షా పత్రాల లీకేజీ వివాదం, సీజేపీ ఆందోళనల వల్ల కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి రావడంతో ఈ ప్రతిపాదనను తాత్కాలికంగా వాయిదా వేసింది. ఇప్పుడు ప్రత్యేక సమావేశాల్లో బిల్లులను ఆమోదించుకోవాలని భావిస్తోంది. అయితే, సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతోన్న వేళ ఈ బిల్లులు చర్చకు వస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. వాస్తవానికి ఒక రాజ్యాంగ సవరణకు పార్లమెంటులో ప్రత్యేక మెజారిటీ అవసరం ఉంటుంది. లోక్‌సభలో ఎన్డీఏ కూటమికి మెజారిటీ ఉన్నప్పటికీ, రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల సంఖ్యాబలం (సుమారు 360 సీట్లు) వారికి లేదు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20మంది ఎంపీలు, శివసేన (యూబీటీ)కి చెందిన ఆరుగురు ఎంపీలు అధికార పక్షంలో చేరడంతో ప్రభుత్వ బలం కాస్త పెరిగింది. ఈ బిల్లులకు మరింత మద్దతు కూడగట్టేందుకు కేంద్ర ప్రభుత్వం డీఎంకే (ఐవీఖ) సహా పలు చిన్న పార్టీలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# అయోమయంలో భారత విదేశాంగ అధికారులు




అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. రూబియో ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులతో సమావేశం కానున్న విషయంపై విదేశాంగ శాఖ అధికారులకే స్పష్టత లేదని విమర్శించారు. ఆ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ వివరణ ఇవ్వాలని అన్నారు. ఒకవేళ మోదీ కోరుకుంటే తానే వివరిస్తానంటూ ఎక్స్‌లో వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఇటీవల రూబియో పర్యటనకు సంబంధించిన వివరాలను వెల్లడించిన నేపథ్యంలో రాహుల్ పలు వ్యాఖ్యలు చేశారు. వచ్చే వారం ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులతో రూబియో సమావేశమవుతారని, ఆ భేటీలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా పాల్గొంటారని భావిస్తున్నట్లు గోర్ తెలిపారు. దీనిపై స్పందించిన రాహుల్, భారత విదేశాంగ శాఖలోనే ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందంటూ కేంద్రంపై తాజాగా విమర్శలు గుప్పించారు.

**'అధికారులంతా అయోమయంలోనే!'**

మార్కో రూబియో తన ఉద్యోగిని ముంబయికి పిలిపించుకున్నారంటూ రాహుల్ తన పోస్టులో పేర్కొన్నారు. విదేశాంగ శాఖలోని అధికారులు ఏం జరుగుతుందో తెలియక అయోమయంలో ఉన్నారని ప్రధాని మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆ విషయం గురించి మోదీ వివరించాల్సి ఉంటుందని, లేదంటే తానే వివరించాల్సి వస్తుందంటూ సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా ఎద్దేవా చేశారు రాహుల్ గాంధీ.

**'గోర్ ఎందుకు వెల్లడిస్తున్నారు?'**

అయితే రూబియో పర్యటనపై కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో రూబియో భేటీ గురించి అమెరికా రాయబారి వివరాలు వెల్లడించడంపై అభ్యంతరం తెలిపింది. ఇలాంటి విషయాలను భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ప్రకటించాల్సి ఉండగా, అమెరికా రాయబారి ఎందుకు వెల్లడిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రశ్నించారు. భారత విదేశాంగ మంత్రి దేశంలో నిర్వహించే సమావేశాల వివరాలను ఇతరులు ప్రకటించడం అసాధారణమని ఆయన వ్యాఖ్యానించారు. రూబియో ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులను కలుస్తారని చెప్పడం ఒకటైతే, ఆ సమావేశానికి జైశంకర్ కూడా వస్తారని అమెరికా రాయబారి ప్రకటించడం మరో విషయమని పేర్కొన్నారు.

**అక్టోబర్ 17 నుంచి 22 వరకు పర్యటన**

బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరంలో జరిగిన చర్చ సందర్భంగా గోర్ ఆ వివరాలను వెల్లడించారు. రూబియో ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులతో సమావేశమవుతారని, ఢిల్లీ నుంచి మరికొందరు అధికారులు కూడా అక్కడికి వస్తారని చెప్పారు. జైశంకర్ కూడా ఈ సమావేశంలో పాల్గొంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆ ప్రకటనే ఇప్పుడు కాంగ్రెస్ విమర్శలకు కారణమైంది. అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, రూబియో అక్టోబర్ 17-22 వరకు ఉజ్బెకిస్థాన్, భారత్‌లో పర్యటించనున్నారు.

తొలుత ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌కండ్‌కు వెళ్లి, అక్కడ సెంట్రల్ ఆసియా దేశాలతో జరిగే సీ5+1 మంత్రుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం భారత్‌కు వచ్చి ముంబయి, గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో పర్యటిస్తారు. భారత్‌లో పర్యటన సందర్భంగా సీనియర్ ప్రభుత్వ అధికారులతో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై చర్చించనున్నారు. ఇంధన రంగంలో పరస్పర సహకారాన్ని పెంచుకునే అవకాశాలపైనా చర్చలు జరపనున్నారు. వ్యాపార రంగానికి చెందిన ప్రముఖులతోనూ రూబియో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై మాట్లాడనున్నారు.

**వాణిజ్యం, ఇంధన రంగాలపై దృష్టి**

రూబియో పర్యటన రాజకీయ చర్చలకే పరిమితం కాకుండా వ్యాపార సంబంధాలపైనా ప్రధానంగా దృష్టి పెట్టనుంది. భారత్- అమెరికా మధ్య వాణిజ్యం, ఇంధన సహకారం, సాంకేతిక రంగంలో భాగస్వామ్యం, పెట్టుబడుల అవకాశాలు ఆ పర్యటనలో కీలకంగా ఉండనున్నాయి. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడం, ఇరు దేశాల మధ్య వ్యాపార సంబంధాలను మరింత విస్తరించడం వంటి అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది మే 23 నుంచి 26 వరకు రూబియో భారత్‌లో పర్యటించారు. ఇప్పుడు ఆయన చేపట్టనున్న పర్యటన ఈ ఏడాదిలో రెండో అధికారిక పర్యటన కానుంది.

# రోజుకు రూ. 200 కోట్ల నష్టం..
# కన్నాట్ ప్లేస్ బంద్‌పై వ్యాపారుల ఆవేదన



'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ప్రతిపాదించిన 'లెహ్రా దో తిరంగా' నిరసన కార్యక్రమం కారణంగా ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో సెంట్రల్ పార్క్‌ను మూసివేయడాన్ని వ్యతిరేకిస్తూ వ్యాపారులు దాఖలు చేసిన పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే, ఈ మూసివేత వల్ల చిన్న వ్యాపారులపై పడే ప్రభావం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరిణామంతో తమకు రోజుకు సుమారు రూ. 200 కోట్ల నష్టం వాటిల్లుతోందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ కిరాణా కమిటీ, ఢిల్లీ ఐరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్ అసోసియేషన్ ఈ మేరకు పిటిషన్ దాఖలు చేశాయి. పిటిషనర్ల తరఫున న్యాయవాది జై అనంత్ దేహద్రాయ్.. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ముందు నేడు వాదనలు వినిపించారు. న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (ఎన్‌డీఎంసీ) అర్ధరాత్రి వేళ పార్క్‌ను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసిందని, పండగ సీజన్‌లో ఈ నిర్ణయం వల్ల వ్యాపార కార్యకలాపాలు స్తంభించిపోయి, తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీజేఐ సూర్యకాంత్.. "ఈ విషయంలో సంబంధిత వర్గాలన్నింటిలోనూ మంచి ఆలోచన వస్తుందని మేము ఆశిస్తున్నాము. పండగ రోజుల్లో చిన్న దుకాణదారులు తమ జీవనోపాధిని ఎలా సంపాదించుకుంటారో మాకు తెలుసు. వారి కుటుంబాలు ఎదుర్కొనే కష్టాలు, ఇబ్బందులు మాకు అర్థమవుతాయి" అని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో జస్టిస్ బాగ్చీ జోక్యం చేసుకుంటూ.. నిరసన తెలిపే హక్కు, శాంతిభద్రతల పరిరక్షణ, వ్యాపారం చేసుకునే హక్కు పరస్పరం ముడిపడి ఉంటాయని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం విధించిన ఆంక్షలు అహేతుకమైనవని, వాటి వల్ల వ్యాపారులకు చట్టవిరుద్ధంగా నష్టం వాటిల్లిందని తర్వాత తేలితే, రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక అధికారాలను ఉపయోగించి కోర్టు నష్టపరిహారం ఇప్పించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే ఢిల్లీ హైకోర్టులో సంబంధిత పిటిషన్లు విచారణలో ఉన్నాయి. దసరా సెలవుల అనంతరం, అక్టోబర్ 26 లేదా 27 తేదీల్లో ఈ పిటిషన్‌పై విచారణ జరిపే అవకాశం ఉంది.

## ఇది ప్రభుత్వాన్ని మార్చే కుట్ర



కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు నేహా బోరాను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఎలక్టోరల్ రోల్స్‌లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో తలపెట్టిన 'లెహ్రా దో తిరంగా' నిరసన ర్యాలీకి కొద్దిసేపటి ముందు ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ సాయంత్రం 5 గంటలకు సెంట్రల్ పార్క్‌లో నిరసన చేపట్టాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. అయితే, ఈ ర్యాలీకి మున్సిపల్ కౌన్సిల్ నుంచి అనుమతి లేదని, ఆ ప్రాంతంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 163 అమల్లో ఉందని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే ర్యాలీకి ముందు అభిజీత్ దీప్కేను, నేహా బోరాను కస్టడీలోకి తీసుకున్నారు. ఈ అరెస్టులు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. ప్రతిపక్షాలు విదేశీ శక్తులతో కలిసి 'ప్రభుత్వాన్ని మార్చే కుట్ర' (రెజీమ్ ఛేంజ్) పన్నుతున్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్ర ఆరోపణలు చేశారు. 'రెజీమ్ ఛేంజ్' వంటి పదాల వాడకంతో ప్రతిపక్షాల అసలు ఎజెండా దేశం ముందు బయటపడిందని.. విదేశీ శక్తులతో కలిసి దేశాన్ని అస్థిరపరిచేందుకు అర్బన్ నక్సల్స్ పన్నిన పన్నాగం ఇది అని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజల తీర్పుతో వస్తుంది కానీ, అరాచకంతో కాదు అని ఆయన హితవు పలికారు. నేతల అరెస్టులు జరిగినప్పటికీ, సుమారు 200 నుంచి 300 మంది నిరసనకారులు కన్నాట్ ప్లేస్‌కు చేరుకుని తమ నిరసనను కొనసాగించారు.

## బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్ కుట్ర..



బంగ్లాదేశ్‌లో జరిగిన తరహాలో భారత్‌లోనూ పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామనే పేరుతో దేశంలో అరాచకాన్ని సృష్టించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని, రాజ్యాంగ సంస్థలను దెబ్బతీయడమే వారి లక్ష్యమని విమర్శించారు. శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్, రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఇటీవలి పరిణామాలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని రాజ్‌నాథ్ అన్నారు. యువత శక్తిని దేశ అభివృద్ధికి వినియోగించకుండా, రాజకీయ అస్థిరత సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పు తీసుకురావాలని కాంగ్రెస్ నేతలు బహిరంగంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. వారి వ్యాఖ్యలను బట్టి ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరచడమే ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు.

**అధికారం కోసమే అరాచకమా?**

ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నామని కాంగ్రెస్ చెబుతున్నా.. అసలు లక్ష్యం అధికారం చేజిక్కించుకోవడమేనని రాజ్‌నాథ్ ఆరోపించారు. 'పాలన మార్పు' వంటి పదాలను ఉపయోగించడం వెనుక ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాజకీయ స్వార్థం కోసం దేశ ప్రయోజనాలను పక్కనపెడితే ప్రజాస్వామ్య చర్చలు వాస్తవాల ఆధారంగా కాకుండా మొండివైఖరి, దుష్ప్రచారానికి వేదికగా మారతాయని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యం పేరుతో అరాచకాన్ని సృష్టించడానికి, రాజ్యాంగ సంస్థలపై దాడులకు, దేశాభివృద్ధికి ఆటంకం కలిగించడానికి ఎవరికీ హక్కు లేదని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు. చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతలను కాపాడుకోవాలని, రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగ వ్యవస్థలను దెబ్బతీయకూడదని సూచించారు. ప్రజల తీర్పును గౌరవించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామనే పేరుతో రాజకీయ గందరగోళం సృష్టించడం మానుకోవాలని రాహుల్‌కు హితవు పలికారు.

**ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని గుర్తుచేస్తూ..**

కాంగ్రెస్ గతంలోనూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీసిందని రాజ్‌నాథ్ విమర్శించారు. 1975లో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ, 1984లో సిక్కులపై జరిగిన హింస, 1990లో కరసేవకుల హత్యలకు సంబంధించిన పరిణామాలను ప్రస్తావించారు. నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ వైఖరిలో మార్పు లేదని ఆరోపించారు. "1975లో ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యాన్ని జైల్లో పెట్టారు. ఇప్పుడు రాహుల్ గాంధీ జేబులో రాజ్యాంగాన్ని పెట్టుకుని అరాచకం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు" అని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుందని కూడా ఆయన ఆరోపించారు. 1993లో ఎన్నికల కమిషనర్ల నియామకం, అప్పటి ప్రధాన ఎన్నికల కమిషనర్ టీఎన్ శేషన్.. ఎన్నికల కమిషనర్ నవీన్ చావ్లాపై చేసిన ఆరోపణలను ప్రస్తావించారు. చావ్లా కాంగ్రెస్ నేతలకు ఎన్నికల సంఘానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని చేరవేశారని శేషన్ ఆరోపించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆయనను తొలగించకుండా కాపాడటమే కాకుండా, తర్వాత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమించిందని రాజ్‌నాథ్ విమర్శించారు.

## అవును, ప్రభుత్వాన్ని మార్చడమే మా లక్ష్యం
## ప్రశాంత్ భూషణ్ సంచలన వ్యాఖ్యలు

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)కి వ్యతిరేకంగా సాగుతున్న నిరసనల వెనుక అసలు ఉద్దేశం ప్రభుత్వాన్ని మార్చడమేనన్న బీజేపీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, సీనియర్ న్యాయవాది, నిరసనకారుల బృంద సభ్యుడు ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ, "అవును, మేము ప్రభుత్వాన్ని మార్చాలనే కోరుకుంటున్నాం" అని చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలతో నిరసనకారుల అంతర్గత ఎజెండా స్పష్టమైందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్రంగా స్పందించారు. గురువారం సాయంత్రం ఢిల్లీలో ఏఐఎస్ఏ నాయకురాలు నేహా బోరా, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేలతో కలిసి ప్రశాంత్ భూషణ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. "ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో నేరం కాదు. ఈ పోరాటం ఇప్పుడు నిజంగా ప్రభుత్వాన్ని మార్చడం కోసమే. ప్రభుత్వం ఇలాగే నిరంకుశంగా వ్యవహరిస్తే, కచ్చితంగా వ్యవస్థలో మార్పు వస్తుంది. గతంలో బీజేపీ కూడా అధికార మార్పిడి కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టింది. ఇప్పుడు మేము చేస్తుంటే కుట్ర అని ఆరోపిస్తారా? ఈ నియంతృత్వ వైఖరికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తున్న సర్కారుపై మా పోరాటం కొనసాగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రశాంత్ భూషణ్ వ్యాఖ్యలపై రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ శుక్రవారం లక్నోలో ఘాటుగా స్పందించారు. "అరాచక రాజకీయాల్లో యువతను పావులుగా మార్చాలని నిరసనకారులు కుట్ర పన్నుతున్నారు. బంగ్లాదేశ్ తరహాలో ఇక్కడ కూడా ప్రభుత్వాన్ని కూల్చడమే వారి లక్ష్యం. వారిలో ఒకరు ఈ విషయాన్ని బహిరంగంగానే వెల్లడించారు, దీన్నిబట్టి వారి అసలు ఎజెండా తేటతెల్లమవుతోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ, ఆయన అనుచరులు దేశంలో అశాంతిని రేకెత్తించడం, రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడం మానుకోవాలని రాజ్ నాథ్ హితవు పలికారు. మరోవైపు, నిరసనకారుల బృందంలోని నేహా బోరా, బంగ్లాదేశ్‌లో జరిగిన యువజన ఉద్యమం తమకు స్ఫూర్తి అని పేర్కొన్న వీడియోను బీజేపీ ప్రధానాస్త్రంగా మలుచుకుంది.

# లిక్కర్ గ్యాంగ్‌కు నిద్ర లేకుండా చేస్తున్న రజత్ భార్గవ

హైదరాబాద్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,500 కోట్ల లిక్కర్ కుంభకోణం కేసులోగ్భ్రాంతికర నిజాలు బయటపడ్డాయి. అప్పట్లో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవ విజయవాడ మేజిస్ట్రేట్ కోర్టు ముందు సెక్షన్ 164 కింద న్యాయమూర్తికి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణలో సమర్పించిన ఆధారాలు ఈ స్కామ్ వెనుక ఉన్న అసలు సూత్రధారుల గుట్టును రట్టు చేశాయి. లిక్కర్ దందా మొత్తం నాటి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే పకడ్బందీ కుట్ర ప్రకారం సాగిందని ఆయన వెల్లడించిన నిజాలు పాత పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి.2022 ఏప్రిల్‌లోనే మద్యం సరఫరా, బ్రాండ్ల కేటాయింపుల్లో జరుగుతున్న అక్రమాలను ఆయన గుర్తించారు. పాపులర్ బ్రాండ్లను తొక్కేసి, డిమాండ్ లేని నకిలీ, లోకల్ బ్రాండ్లకు అడ్డగోలుగా ఇండెంట్లు పెట్టడంపై నాటి బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డికి, ప్రత్యేక అధికారి సత్యప్రసాద్‌కు ఆయన మెమోలు జారీ చేశారు. అయితే, ఆ మెమోలను వెనక్కి తీసుకోవాలని, సదరు అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి కోటరీలోని ముఖ్య కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిలు ఆయనపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చారు. రజత్ భార్గవ ఆధారాలతో సహా వీటిని దర్యాప్తు సంస్థలకు ఇచ్చారు.ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నించినందుకు రజత్ భార్గవ రెక్కలు విరిచేసేలా సీఎంవో కీలక నిర్ణయాలు తీసుకుంది.



ఎక్సైజ్ స్పెషల్ సీఎస్ పరిధిలో ఉండే ఆర్డర్ ఫర్ సేల్ అధికారాలను ఆయన నుంచి రాత్రికి రాత్రే లాక్కొని, తమకు అనుకూలంగా పనిచేసే కిందిస్థాయి అధికారులకు కట్టబెట్టారు. ప్రసిద్ధ బ్రాండ్ల ఇండెంట్లను మ్యాన్యువల్ విధానంలో మార్చేసి, కమిషన్లు చెల్లించే మద్యం కంపెనీలకే ఆర్డర్లు వెళ్లేలా మాయాజాలం చేశారు. ఈ దందాను సీఎం సమీక్షల్లో రజత్ భార్గవ లేవనెత్తినా, ధనుంజయ్‌రెడ్డి ఆ అంశాలను మినిట్స్‌లో చేర్చకుండా తొక్కిపెట్టేవారని, జగన్ కోటరీ ఆదేశాల మేరకు బెంబేలెత్తించడంతో తాను ఒంటరిగా పోరాడలేక మౌనం వహించాల్సి వచ్చిందని ఆయన వాంగ్మూలంలో పేర్కొన్నారు.మరోగ్భ్రాంతికర విషయం ఏమిటంటే? వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే ముందు 2019 నుంచి 2024 వరకు జరిగిన వాఈబా ఆర్డర్ల డేటాను, ప్రభుత్వ రికార్డులను మాయం చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. అప్పటి ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్‌ను పాత తేదీలతో సంతకాలు చేసి డేటాను ట్యాంపర్ చేయమని సీఎంవో నుంచి ఒత్తిడి తెచ్చారని, ఆయన అంగీకరించకపోవడంతో రజత్ భార్గవపై కూడా ఒత్తిడి పెంచారని తెలుస్తోంది. అయితే, తాము ఈ అక్రమాలకు సహకరించలేదని, దానికి సంబంధించిన రికార్డుల పరంపర ఇప్పటికీ సెక్రటేరియట్ ఫైళ్లలో భద్రంగా ఉందంటూ దానికి సంబంధించిన సాక్ష్యాలను కూడా ఆయన ఈడీ దర్యాప్తు అధికారుల ముందుంచారు.ప్రస్తుతం రజత్ భార్గవ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా ఈడీ, సిట్ విచారణను మరింత వేగవంతం చేశాయి. సీఎంవో స్థాయి నుంచి సాగిన రూ. 3,500 కోట్ల కిక్‌బ్యాక్స్, మనీలాండరింగ్ నెట్‌వర్క్ గుట్టు వీడటంతో నాటి ప్రభుత్వ పెద్దలకు అరెస్టు భయం పట్టుకుంది. ప్రజాధనాన్ని దోచుకుని, జనం ప్రాణాలతో చెలగాటమాడిన లిక్కర్ ముఠా అసలు ముసుగులు త్వరలోనే పూర్తిగా తొలగిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# కాంగ్రెస్ ఓటు చోరీ సభ
# సొంత ప్రభుత్వంపైనే అవిశ్వాసమా?

హైదరాబాద్ : తెలంగాణ వేదికగా భారీ ఎత్తున ఓటు చోరీ సభను నిర్వహించాలని, దీనికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించింది. కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా, దేశంలో ఈవీఎంల దుర్వినియోగం , ఓటర్ల తొలగింపుపై జాతీయ స్థాయిలో సాగిస్తున్న పోరాటంలో భాగంగా హైదరాబాద్‌లో ఈ బహిరంగ సభను ప్లాన్ చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ గడ్డపై ఈ రకమైన సభను నిర్వహించడం రాజకీయంగా పెద్ద వ్యూహాత్మక తప్పిదమని, ఇది తమ సొంత ప్రభుత్వం సాధించిన ప్రజానుకూల విజయాన్ని తమకు తామే ప్రశ్నించుకోవడం లాంటిదని పొలిటికల్ సర్కిళ్లలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.గత శాసనసభ ఎన్నికల్లో ఇదే కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో, అవే ఈవీఎంల ద్వారా జరిగిన పోలింగ్‌లోనే కదా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 64 స్థానాలు సాధించి, పదేళ్ల బిఆర్ఎస్ రహిత పాలనకు తెరదీస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పీఠాన్ని అధిరోహించింది? తాము గెలిచిన రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియ అంతా పవిత్రంగా, పారదర్శకంగా జరిగిందని.. ప్రజా తీర్పు వెల్లువెత్తిందని సంబరాలు చేసుకుని, బిజెపి, ఇతర ప్రత్యర్థి పార్టీలు గెలిచిన చోట్ల మాత్రం ఓటు చోరీ జరిగిందని ప్రచారం చేయడం పచ్చి ద్వంద్వ నీతి కాదా అన్న ప్రశ్నవినిపిస్తోంది. సోషల్ మీడియా వేదికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయంపై నెటిజన్ల నుంచి, ముఖ్యంగా ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి శ్రేణుల నుంచి సెటైర్లు పేలుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ ఈవీఎంలు సరిగ్గా పనిచేసి, పక్కనే ఉన్న మహారాష్ట్ర , లోక్‌సభ ఎన్నికల్లో ఫలితాలు తేడా వస్తే ఈవీఎంలలో తప్పు ఉందనడం ఎంతవరకు సమంజసమని నెటిజన్లు నిలదీస్తున్నారు. సొంత రాష్ట్రంలో సభ పెట్టి ఓటు చోరీ అనడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన విజయంపై కాంగ్రెస్ అధిష్ఠానమే అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు సంకేతాలు వెళ్తున్నాయన్న అభిప్రాయం



వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో మోదీ ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేసేందుకు చేస్తున్న ఈ పోరాటం.. హైదరాబాద్‌ను వేదికగా చేసుకోవడం వల్ల స్థానిక రాజకీయాల్లో అధికార పార్టీకి తీవ్ర నష్టం చేకూర్చే ప్రమాదం ఉంది.తెలంగాణలో బిఆర్ఎస్ ఇప్పటికే కాంగ్రెస్ హామీల అమలు నిరసనలు తెలుపుతోంది. ఈ సమయంలో కాంగ్రెస్ స్వయంగా ఈవీఎంలు, ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు రేకెత్తించేలా సభలు నిర్వహిస్తే కాంగ్రెస్ తీరును బిఆర్ఎస్, బిజెపిలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పక్కా ప్లాన్ చేసుకుంటాయి. ఏదైనా రాజకీయ పోరాటం చేసేటప్పుడు ఆ వేదిక ఎక్కడ ఉందనేది అత్యంత కీలకం. బిజెపి బలంగా ఉన్న గుజరాత్, ఉత్తరప్రదేశ్ లేదా మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ ఓటు చోరీ సభలను నిర్వహిస్తే కాంగ్రెస్‌కు రాజకీయంగా లబ్ధి చేకూరేది. కానీ తమ సొంత ప్రభుత్వం కొలువుదీరిన తెలంగాణలో ఈ తరహా సభ పెట్టడం వల్ల.. కాంగ్రెస్ గెలిస్తేనేమో ప్రజాస్వామ్యం గెలిచినట్లు.. ప్రత్యర్థులు గెలిస్తే ఓటు చోరీ జరిగినట్లా? అనే ప్రతిపక్షాల విమర్శలకు కాంగ్రెస్ నేతలు సరైన సమాధానం చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం స్థిరమైన పాలన అందిస్తున్న తరుణంలో, రాహుల్ గాంధీని ఇలాంటి వివాదాస్పద అంశంతో తెలంగాణకు తీసుకురావడం కంటే.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించే వేదికగా మార్చుకుంటే కాంగ్రెస్‌కు ఎక్కువ మేలు జరిగేదని ఆ పార్టీలోని సీనియర్ నేతలే గుసగుసలాడుతున్నారు. జాతీయ స్థాయి రాజకీయ ఎజెండాను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవడంలో కాంగ్రెస్ మరోసారి తడబడిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థ

హైదరాబాద్ : హైదరాబాద్‌లో ప్రజా రవాణాను మరింత సులువుగా, వేగంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. సిటీలో రవాణా రద్దీని తగ్గించేందుకు మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ సర్వీసులతో పాటు 'పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్' వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల లీ అసోసియేట్స్ సంస్థ ఇచ్చిన నివేదికను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ ప్రతిపాదిత నాలుగు కారిడార్లలో ఐటీ కారిడార్ పరిధిలోని మూడింటికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

రాయదుర్గం – కూకట్‌పల్లి కారిడార్
హైటెక్‌సిటీ – రాయదుర్గం నాలెడ్జి సిటీ కారిడార్
కొండాపూర్ – ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కారిడార్

ఈ మూడు మార్గాల్లో ప్రయాణించే వారికి ప్రయోజనం చేకూరేలా, ప్రతి కారిడార్‌కు మూడు వేర్వేరు ప్రత్యామ్నాయాలను సూచించాలని ఏజెన్సీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.నాల్గో కారిడార్‌ను అసెంబ్లీ, లక్డీకాపూల్, సచివాలయం, ట్యాంక్‌బండ్ ప్రాంతాలను కలుపుతూ రూపొందించారు. అయితే, ఈ మార్గంలో కొన్ని సాంకేతిక సవాళ్లు ఉన్నందున, దీనిని రాణిగంజ్ వరకు పొడిగించే సాధ్యాసాధ్యాలపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు.పీఆర్‌టీఎస్ (పాడ్ ట్యాక్సీ) నిర్మాణానికి కిలోమీటరుకు సుమారు రూ.120 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టులో రెవెన్యూ కంటే ప్రయాణికుల భద్రత, సెఫ్టీకి




ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు.పాతబస్తీతో సహా నగరంలోని నాలుగు మెట్రోరైలు కారిడార్ల కోసం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైలు అధికారులు జనరల్ కన్సల్టెన్సీ టెండరు గడువు మరోసారి పొడిగించారు. ముందు అక్టోబరు 8 వరకు ఉన్న గడువు ముగిసేనాటికి తగిన స్పందన రాకపోవడంతో, ఈ గడువును ఈ నెల 22వ తేదీకి పొడిగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.ఈ పీఆర్‌టీ వ్యవస్థ, మెట్రో విస్తరణ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే, భాగ్యనగరంలో ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ప్రజలు భావిస్తున్నారు.

## ఎల్‌నినోతో ఆహార కొరత ముప్పు!

-మొదటిపేజీ తరువాయి

జరుపుకుంటారు.

### ఆహార వృథాను అరికట్టాలి

రైతుల కఠోర శ్రమతో పండిన ఆహార ధాన్యాలు రకరకాలుగా వృథా అవుతున్నాయి. ఒకవైపు టన్నుల కొద్దీ ఆహారం వృథా అవుతుంటే నల్గొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ, భువనగిరి వంటి ప్రధాన పట్టణాల్లో ఎంతో మంది పేదలు, అవసరంలో ఉన్న వారు కనీస భోజనం దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో ప్రతి వ్యక్తి సగటున ఏడాదికి 55 కిలోల ఆహారాన్ని వృథా చేస్తున్నారు. సామాజిక కార్యక్రమాలు, వేడుకలు, హోటళ్లలో జరిగే ఆహార వృథాను అరికట్టగలిగితే, ఆకలి చావులను సగానికి పైగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో ఆహార వృథా చాలా ఎక్కువగా ఉంది. ఐదు ఏళ్లలోపు పిల్లల మరణాలకు పోషకాహార లోపమే కారణమని ఐసీఎంఆర్ హెచ్చరించింది.

### అప్రమత్తంగా ఉండండి

ఎల్‌నినో ప్రభావం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని పెద్దవూర రైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్? సోమ పవన్ కుమార్ పేర్కొన్నారు. 'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఆహార ధాన్యాలు, ఇతర ఆహార పదార్థాల వృథాను పూర్తిగా అరికట్టాలి. అందుబాటులో ఉన్న ఆహార ధాన్యాలను సురక్షితమైన పద్ధతుల్లో నిల్వ చేసుకోవడం మంచిది. ముఖ్యంగా ప్రస్తుతం వరి సాగు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో బియ్యాన్ని భద్రపరుచుకోవడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే ఆహార కొరతను అధిగమించవచ్చు' అని సూచించారు.

### వర్షపాత వివరాలు

రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే వర్షపాతం తక్కువగా ఉంది. ఈ గురువారం వరకు చూసుకుంటే నల్గొండలో 326.6 మిల్లీ మీటర్లు కురిసింది. ఇంకా కురవాల్సింది 553.3 మిల్లీమీటర్లు. మొత్తం వర్షపాత లోటు 41 శాతం ఉంది. సూర్యాపేటలో 439.1 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఇంకా 627.4 మిల్లీమీటర్లు కురవాల్సి ఉంది. ఇక్కడ లోటు వర్షపాతం 30 శాతం ఉంది. ఇక యాదాద్రి భువనగిరి జిల్లాలో చూసుకుంటే కురవాల్సిన వర్షం 591.0 మిల్లీమీటర్లు. ప్రస్తుతం కురిసింది 414.5 మిల్లీమీటర్లు. ఇక్కడ 30 శాతం లోటు వర్షపాతం ఉంది.

## అన్ని విధాలుగా సహకారం

-మొదటిపేజీ తరువాయి

ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

### అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం

రాష్ట్రంలో కార్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరిన సీఎం ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు దేశంలో మిగతా ప్రాంతాలతో పోలిస్తే అన్నివిధాలుగా అనుకూలమైన ప్రాంతమని హ్యుందాయ్ బృందానికి రేవంత్‌రెడ్డి వివరించారు. ఫ్యూర్ ప్రాంతంలో మ్యానుఫ్యాక్చర్ రంగం అభివృద్ధిని సర్కార్ ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని చెప్పారు.

### తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానం

డిసెంబరులో ఫ్యూచర్ సిటీలో జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని హ్యుందాయ్ బృందాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. తెలంగాణను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నిలిపేందుకు, గ్లోబల్ సిటీగా హైదరాబాద్?ను తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న పలు రకాల చర్యలను ముఖ్యమంత్రి హ్యుందాయ్ ఇండియా ఎండీ చాంగ్యో చోకు వివరించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ అడ్వాన్స్‌డ్ ఇంజినీరింగ్ కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ విజన్‌లో భాగస్వామ్యం అవుతామని హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఎండీ సీఎం రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చారు.

## రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలను ఆయన "తాటాకు చప్పుళ్లు"గా అభివర్ణించారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, దేశంలో అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూలదోయాలని విపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది" అంటూ కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ఇది ప్రజాతీర్పును అవమానించడమేనని పేర్కొన్నారు. "ప్రధానిగా నరేంద్ర మోదీ 2029 వరకు కొనసాగాలని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. అయితే, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ప్రభుత్వాలను మార్చినట్లుగా ఇక్కడ కూడా చేయాలని ప్రతిపక్షాలు దింపుడుకల్లం ఆశలతో ఉన్నాయి. వారి ఆశలు ఎప్పటికీ నెరవేరవు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు. ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం స్థిరంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ పనితీరును చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసే తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదని, తమ ప్రభుత్వం అత్యంత స్థిరంగా ఉందని, పూర్తికాలం కొనసాగుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఎన్‌హెచ్-65 ఆరు లైన్ల విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్.

హైదరాబాద్ : హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్?65) విస్తరణకు రంగం సిద్ధమైంది. ఏపీ, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, సరుకు రవాణా వాహనాలకు ఈ జాతీయ రహదారి అత్యంత కీలకం. అయితే, ఈ రహదారిపై రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. దీంతో నిత్యం ట్రాఫిక్ జామ్ ల కారణంగా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా పండుగుల సమయాల్లో హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి చౌటుప్పల్, నల్గొండ, సూర్యాపేట మీదుగా ఆంధ్రప్రదేశ్ వెళ్లే మార్గంలో రద్దీ విపరీతంగా ఉంటుంది. అంతేకాక ఈ రహదారిపై వాహనాల రాకపోకల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రమాదాలుసైతం చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారిని ఆరులైన్లుగా విస్తరించేందుకు అనుమతి లభించింది. అయితే, రహదారి విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్ అయింది.హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉంది. దీనిని ఆరు లైన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. అయితే, ఈ విస్తరణ పనులు 2027 జనవరి నుంచి ప్రారంభించనున్నట్లు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో సోమవారం ఎన్‌హెచ్ఏఐ ఛైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమై విస్తరణ పనులు, రహదారి భద్రతపై చర్చించారు.రహదారి విస్తరణలో ఆరు ప్రధాన వరుసలతో పాటు సర్వీసు రోడ్లు, జంక్షన్ల మెరుగుదల, సురక్షితంగా రోడ్డు దాటేందుకు అండర్‌పాస్‌లు, అవసరమైన చోట నియంత్రిత ప్రవేశ సదుపాయాలు కీలకంగా మారనున్నాయి. ఇవి పూర్తయితే హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే ప్రయాణికులతోపాటు సరకు రవాణా రంగానికి కూడా ప్రయోజనం కలగనుంది.

# కోతల ప్రకంపనలు!

**విద్యుత్ శాఖలో తాజా పరిణామాల కలకలం.. విద్యుత్ సరఫరాలో అంతరాయాలపై సీఎం సీరియస్**

**వెనువెంటనే 'యాదాద్రి'పర్యవేక్షణకు ఐదుగురు ఐఏఎస్‌లతో కమిటీ.. ప్లాంట్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక ఇవ్వనున్న కమిటీ**

**ఇంధన శాఖ ప్రత్యేక సీఎస్ మిత్తల్, జెన్‌కో ఎండీ హరీశ్‌ను పక్కన పెట్టడంపై సందేహాలు**

**నివేదిక ఆధారంగా ఇద్దరు ఉన్నతాధికారులపై వేటు పడుతుందనే చర్చ.. మరోవైపు హుటాహుటిన యాదాద్రికి వెళ్లిన మిత్తల్, హరీశ్**

**జెన్‌కో డైరెక్టర్లూ అక్కడే మకాం..సీఎం వ్యాఖ్యలపై అంతర్గత సమావేశంలో చర్చ!**

**విధుల్లో నిర్లక్ష్యం ఆరోపణలతో యాదాద్రి సీఈ సస్పెన్షన్.. ఉన్నతాధికారులతో మాట్లాడి ఆరా తీసిన డిప్యూటీ సీఎం భట్టి!**



**హైదరాబాద్:** ఇంధన శాఖలో విద్యుత్ కోతల ప్రకంపనలు మొదలయ్యాయి. కోతలు కొనసాగితే ఐఏఎస్‌లపై సైతం చర్యలకు వెనుకాడనని బుధవారం ముఖ్యమంత్రి హెచ్చరించారు. వెనువెంటనే గురువారం యాదాద్రి థర్మల్ ప్లాంట్ పర్యవేక్షణ, పరిశీలనకు ప్రభుత్వం ఐదుగురు ఐఏఎస్‌లతో కమిటీ వేసింది. దీంతో ఉన్నతాధికారులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, జెన్‌కో ఎండీ హరీశ్ హుటాహుటిన యాదాద్రి ప్లాంట్‌కు వెళ్ళారు. ఇక జెన్‌కో డైరెక్టర్లంతా అక్కడే మకాం వేశారు. మరోవైపు యాదాద్రి థర్మల్ కేంద్రం చీఫ్ ఇంజనీర్ సురేష్ నాయక్‌ను జెన్‌కో ఎండీ సస్పెండ్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. మరోవైపు యాదాద్రి కేంద్రంగా ఇంధనశాఖ, జెన్‌కో ఉన్నతాధికారులు రహస్యంగా సమావేశమైనట్టు తెలిసింది. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై అధికారులు సీరియస్‌గా చర్చించినట్టు తెలిసింది. సీఎం వ్యాఖ్యలపై కొందరు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కాగా ఈ భేటీ జరిగిందనే సమాచారంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దీనిపై ఆరా తీసినట్టు తెలిసింది. మొత్తం మీద తాజా పరిణామాలు విద్యుత్ శాఖలో తీవ్ర కలకలం రేపుతుండగా, కొందరు కీలక అధికారులపై చర్యలు తప్పవనే చర్చా ఇంధన శాఖలో జరుగుతోంది.

### యాదాద్రి చుట్టూ వివాదం

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం సాక్షిగా వివాదం మొదలైంది. బొగ్గు కొరత తీవ్రంగా ఉందని అధికారులు చెబుతున్నారు. 4 వేల మెగావాట్ల ప్లాంట్ల నుంచి కేవలం సగటున 400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కూడా జరగడం లేదు. మిగతా ప్లాంట్లూ బొగ్గు కొరతను ఎదుర్కొంటున్నాయి. జల విద్యుత్ ప్రాజెక్టులు పడకేశాయి. కొందామన్నా బహిరంగ మార్కెట్‌లో కరెంటు అంత సులభంగా అందుబాటులో లేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా అనధికారిక కోతలు అమలవుతున్నాయి. కరెంటు కోతలపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తుండగా, ప్రజలు సైతం నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

దీంతో సీఎం ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జెన్‌కో ఎండీపై సీరియస్ అయ్యారు. 4 వేల మెగావాట్ల ప్లాంట్ సరిగా పని చేయకపోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో ఐదుగురు ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసింది. చెవ్వూరు హరికిరణ్ (ఎక్సైజ్ కమిషనర్), వెంకటేశ్ ధోత్రే, (విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి), రాహుల్ రాజ్ (సహకార శాఖ ప్రత్యేక కమిషనర్, రిజిస్ట్రార్), జెండాగే హనుమంత్ కొండిబా (ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో), కిల్లు శివకుమార్ నాయుడు (ఆర్అండ్ఆర్, భూసేకరణ కమిషనర్)ను కమిటీలో చేర్చింది.

### యాదాద్రిపై దృష్టి.. విస్తృత తనిఖీలు

కొన్నాళ్ళుగా ఇంధనశాఖ, జెన్‌కో ఉన్నతాధికారులు ఇచ్చే నివేదికల్లో విశ్వసనీయత లేదని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఈ ఐదుగురు అధికారులూ బొగ్గు సరఫరా నుంచి విద్యుదుత్పత్తి వరకు తనిఖీలు నిర్వహించడంతో పాటు యాదాద్రిలో జరిగే పరిణామాలను పరిశీలిస్తారు. గురువారం నుంచి ఈ నెలాఖరు వరకూ ఈ బృందం యాదాద్రి థర్మల్ ప్లాంట్‌ను పరిశీలించి నివేదిక ఇస్తుంది. దీని ఆధారంగా ఉన్నతాధికారులపై వేటు వేస్తారనే ప్రచారం జరుగుతోంది. కాగా కమిటీ ప్లాంట్‌లోని నాలుగు యూనిట్లూ పూర్తిస్తాయిలో పని చేస్తున్నాయా? లేదా?.. ఉత్పత్తి తగ్గడానికి కారణాలేమిటి? నాలుగు బొగ్గు సరఫరా వ్యవస్థలు (కోల్ స్ట్రీమ్స్) కూడా పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయా? ఏవైనా అంతరాయాలు ఉంటే వాటికి కారణాలేమిటి? బొగ్గు సరఫరా వ్యవస్థల గరిష్ట సామర్థ్యం ఎంత? ప్రస్తుతం ఎంత మేర సరఫరా జరుగుతోంది? అనే అంశాలను పరిశీలిస్తుంది. ప్లాంట్‌కు అందుతున్న బొగ్గు గ్రేడ్ ఏమిటి? ఆ నాణ్యతకు అనుగుణంగా విద్యుదుత్పత్తి జరుగుతోందా? బొగ్గు నాణ్యతలో తేడాల వల్ల ఉత్పత్తిపై ప్రభావం పడుతోందా? అనే విషయాలను సమీక్షించనుంది.

నాలుగు యూనిట్లకు అవసరమైన స్థాయిలో బొగ్గు సరఫరా అవుతోందా? బొగ్గును బంకర్లలోకి పంపే ప్రక్రియలో కీలకమైన వీఈజీఎఫ్ (వేరియబుల్ గేట్ ఫీడర్లు)లో జామింగ్ సమస్యలు ఏమైనా ఉన్నాయా? వీటివల్ల బొగ్గు సరఫరాకు ఆటంకం కలుగుతోందా? ప్లాంట్‌లో బీహెచ్ఈఎల్ చేపట్టాల్సిన పనులు ఇంకా ఏమైనా పెండింగ్‌లో ఉన్నాయా? వాటి ప్రస్తుత స్థితిగతులు తదితర అంశాలను కమిటీ తనిఖీ చేసి నివేదిక ఇవ్వనుంది. బొగ్గు రేక్‌లను అన్ లోడింగ్ చేయడానికి పడుతున్న సమయం ఎంత? ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలేమిటి? అనే అంశాలను కూడా అధికారులు పరిశీలించనున్నారు.

### ఆ ఇద్దరు ఉన్నతాధికారులపై వేటు లక్ష్యంగా..?

ఐదుగురు సభ్యుల కమిటీ పూర్తి వివరాలతో నివేదిక రూపొందించనుంది. అయితే వీటన్నింటిపైనా కొన్నేళ్ళుగా పట్టున్న ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మిత్తల్, జెన్‌కో ఎండీ హరీశ్‌ను కాదని మరో కమిటీ వేయడంపై అనేక సందేహాలు నెలకొంటున్నాయి. ఈ ఇద్దరి అధికారుల వైఫల్యాన్ని లక్ష్యంగా చేసుకుని, వేటు వేయడానికే కమిటీ వేసినట్టు జెన్‌కో వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### డిప్యూటీ సీఎం ప్రశంసించిన మర్నాడే..!

తాజా పరిణామాల నేపథ్యంలో ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి, జెన్‌కో ఎండీ యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు వెళ్ళారు. జెన్‌కో డైరెక్టర్లంతా వారిని అనుసరించారు. నైనీ బ్లాక్ నుంచి బొగ్గు రప్పించడం, సింగరేణి బొగ్గు పెంచడం, ఉత్పత్తి మెరుగు పర్చడానికే సమావేశం నిర్వహించినట్టు అధికారులు చెబుతున్నారు. అయితే సీఎం చేసిన వ్యాఖ్యలపై అధికారులు చర్చించినట్టు తెలిసింది. వాస్తవానికి ఒకరోజు ముందే డిప్యూటీ సీఎం విక్రమార్క విలేకరుల సమావేశంలో అధికారుల కృషిని ప్రశంసించారు. ఆ మర్నాడే సీఎం సీరియస్‌గా వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇంతలోనే ఈ మార్పు ఏమిటి? అనే దానిపై అధికారులు చర్చించినట్టు తెలిసింది. కమిటీ వేయడం వెనుక ఉన్నతాధికారులను తప్పించే లక్ష్యం ఉందనే అభిప్రాయం వ్యక్తమైనట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వేసిన కమిటీకి సహకరించకూడదనే చర్చా అధికారులు, సిబ్బందిలో జరిగినట్టు సమాచారం. అయితే తన శాఖలో సీఎం జోక్యం, అధికారుల సమావేశంపై డిప్యూటీ సీఎం భట్టి ఆరా తీసినట్లు తెలిసింది. గురువారం ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడినట్టు విద్యుత్ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

# ఉస్మానియా.. ఎందుకీ కష్టాలు



**హైదరాబాద్ :** హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఉస్మానియా ఆసుపత్రి పేరుకు పెద్దాసుపత్రి అయినా లోపల పరిస్థితులు పూర్తిగా దారుణంగా మారాయి. రోజువారీ వైద్యం కోసం వేలాది మంది రోగులు వస్తున్నప్పటికీ కనీస వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. చిన్న ఎక్స్ రే తీయాలన్నా యంత్రాలు పనిచేయక రోగులు తమ స్మార్ట్ ఫోన్లలో ఫొటోలు తీసుకుని వైద్యులకు పంపాల్సిన దుస్థితి నెలకొంది. మూలపడిన సీటీ స్కాన్ యంత్రాలు రోగుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. 15 సంవత్సరాల క్రితం ఉన్న సౌకర్యాలు కూడా నేడు కరువయ్యాయి. ఉచిత వైద్యం అందే ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం కోల్పోయి రోగులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. డాక్టర్లే స్వయంగా రోడ్డుపైకి వచ్చి ఆందోళనలు చేపట్టాల్సి వస్తోందంటే అక్కడి సమస్యల తీవ్రత ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఆరోగ్యశ్రీ నిధులు సకాలంలో విడుదల కాకపోవడం, సప్లయర్లు మందుల సరఫరా నిలిపివేయడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. రూ.600 కోట్ల పెండింగ్ బకాయిలు ఉన్నట్లు సమాచారం.ఉస్మానియా ఆసుపత్రిలో కార్డియాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ వంటి 18 రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు ఉన్నా గుండె జబ్బుతో వచ్చేవారికి స్టెంట్ వేసే నాథుడు లేడు. ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగి ఏకంగా నాలుగేళ్లు దాటిపోవడం అక్కడి అత్యంత దయనీయ పరిస్థితిని కళ్లకు కడుతోంది. క్యాథ్ ల్యాబ్ పనిచేయకపోవడం వల్ల అత్యవసర సమయాల్లో నిమ్స్ ఆసుపత్రికి రోగులను రిఫర్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనస్తీషియా విభాగంలో కీలక పరికరాలు లేవు. ఆర్థోపెడిక్ సర్జరీలకు అవసరమైన ఇంప్లాంట్లు రావడం లేదు. చివరికి కుట్లు వేసేందుకు ఉపయోగించే నీడిల్స్ సూచర్ మెటీరియల్స్ కూడా అందుబాటులో లేవని వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ చేసే బైపాస్ యంత్రానికి కనీసం బ్యాటరీ బ్యాకప్ కూడా లేదు. ఈ సమస్యల కారణంగా వైద్య విద్యార్థుల శిక్షణ కూడా తీవ్రంగా దెబ్బతింటున్నది. ఆపరేషన్ థియేటర్లలో సౌకర్యాలు లేకపోవడంతో శస్త్రచికిత్సలు అర్థంతరంగా ఆగిపోతున్నాయి.ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం దాతలు దొరికినా సర్జరీ చేసేందుకు అవసరమైన పరికరాల కొరత వేధిస్తోంది. ఐదు నెలలుగా లివర్ మార్పిడి కోసం తిరుగుతున్న చిన్నారి పరిస్థితి ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. అనుమతులు అన్నీ లభించినా మందులు లేవనే సాకుతో వైద్యం ఆలస్యం అవుతోంది. ప్రైవేట్ ఆసుపత్రులలో లక్షలాది రూపాయలు ఖర్చు చేయలేక మధ్యతరగతి పేద ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆసుపత్రికి అవసరమైన మందులు సర్జికల్స్ సప్లై చేసేందుకు ట్విన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్ నిరాకరించింది. ఒక్క ఉస్మానియా ఆసుపత్రి నుంచి మాత్రమే సుమారు రూ.35 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని సప్లయర్లు చెబుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ నిధుల నుంచి ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని వారు వాపోతున్నారు. పాత బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే మళ్లీ సరఫరా ప్రారంభిస్తామని స్పష్టం చేస్తున్నారు. ఈ నిధుల కొరత కారణంగా అన్ని రకాల వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి.తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా అందాల్సిన మందుల సరఫరా కూడా నిలిచిపోయింది. ఉస్మానియా మాత్రమే కాకుండా అనుబంధంగా ఉన్న ఎమ్ఎన్‌జే, పేట్లబురుజు మెటర్నిటీ, నీలోఫర్ ఆసుపత్రులలో కూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. వైద్య విద్యార్థులు పీజీ సీట్లు సాధించి ఇలాంటి పెద్దాసుపత్రికి వచ్చినా సరైన రోగుల శస్త్రచికిత్సలు నేర్చుకోలేకపోతున్నారు. వైద్య పరికరాలు రిపేర్ చేయించే నాథుడు లేకపోవడంతో లక్షలాది మంది రోగుల ప్రాణాలు గాలిలో దీపంలా మారాయి. అధికారులు ప్రభుత్వ పెద్దలు స్పందించి పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని అంతా కోరుతున్నారు. బకాయిలన్నీ చెల్లించి సప్లయర్లు మళ్లీ ముందుకు వస్తేనే ఆసుపత్రి గాడిన పడుతుంది. లేకపోతే నిరుపేదలకు వైద్యం అందడం అసాధ్యంగా మారుతుంది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే రోజు ఎప్పుడ వస్తుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఉస్మానియా ఆసుపత్రిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వైద్య పరికరాల కొనుగోలుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. మూలనపడిన యంత్రాలను వెంటనే బాగు చేయించి అందుబాటులోకి తీసుకురావాలి. సప్లయర్లతో చర్చలు జరిపి బకాయిల సమస్యను పరిష్కరించాలి. అత్యవసర మందులు సర్జికల్స్ కొరత లేకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి. అప్పుడే రోగులకు మెరుగైన వైద్యం అందుతుంది. లేదంటే పెద్దాసుపత్రిలో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంటుంది. వైద్యులు రోడ్డెక్కి నిరసన తెలపాల్సిన దుస్థితి పోయి ప్రశాంతంగా వైద్యం అందించే వాతావరణం కల్పించాలి. అనుబంధ ఆసుపత్రుల పరిస్థితిని కూడా మెరుగుపరచాలి. యువతకు సరైన శిక్షణ అందేలా చూడాలి. ప్రభుత్వ స్పందనపైనే ఉస్మానియా భవిష్యత్తు ఆధారపడి ఉంది.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

**వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్**

**మున్సిపల్ సిబ్బందికి దుస్తుల పంపిణీ..**



**మరిపెడ,అక్టోబర్16(సూర్యరేఖ)** మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి,సంప్రదాయ బద్ధంగా వేడుకలు నిర్వహించారు .తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగతో మున్సిపల్ కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది.బతుకమ్మ సంబరాల సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.మున్సిపల్ సిబ్బంది సేవలను గుర్తిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి,కౌన్సిలర్లు,మెప్మా సభ్యులు,మహిళలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లచెరువు అర్జున్ బస్తీలో దుర్గామాత మండపాన్ని సందర్శించిన ఎస్.వెంకటేష్

**మూలా నక్షత్రం సందర్భంగా చిన్నారులకు పుస్తకాల పంపిణీ..మహా అన్నదానంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు**







**రాజేంద్రనగర్,అక్టోబర్ 16 (సూర్యరేఖ):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కాటేదాన్ డివిజన్ పల్లచెరువు అర్జున్ బస్తీలో పల్లచెరువు యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత అమ్మవారి మండపాన్ని బీఆర్ఎస్ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ సందర్శించారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీ సరస్వతీ దేవి మూలా నక్షత్రం శుభసందర్భంగా చిన్నారులకు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. చదువుల తల్లి సరస్వతీ దేవి ఆశీస్సులతో చిన్నారులందరికీ మంచి విద్య,జ్ఞానం లభించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రార్థించినట్లు తెలిపారు.దసరా నవరాత్రి ఉత్సవాలు డివిజన్ పరిధిలో ఆధ్యాత్మిక శోభను నింపడంతో పాటు ప్రజల్లో సోదరభావాన్ని,ఐక్యతను పెంపొందిస్తున్నాయని అన్నారు.యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ ముందుండటం అభినందనీయమని పేర్కొంటూ పల్లచెరువు యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.డివిజన్ ప్రజలందరికీ దేవీ నవరాత్రి ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హరి చరణ్,కొంపల్లి జగదీష్, రామస్వామి,జె.సునీల్,రిషి,బొంబాయి రవి,అశోక్ కుమార్,పల్లచెరువు యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక బస్తీ ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేణికుంట్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి ముత్తాపూర్ గ్రామస్తులు..

బీఆర్ఎస్‌లో చేరిన ఇద్దరు మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీ



**నెన్నెల,అక్టోబర్16(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం ముత్తాపూర్ గ్రామానికి చెందిన సుమారు 30మంది గ్రామస్తులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రేణికుంట్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ముత్తాపూర్ మాజీ సర్పంచులు చంద్రయ్య,తిరుపతి,కన్నెపల్లి మాజీ ఎంపీటీసీ మంగయ్య తదితరులు బీఆర్ఎస్‌లో చేరినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రేణికుంట్ల ప్రవీణ్ మాట్లాడుతూ...పార్టీలో చేరిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,అన్యాయాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసే వరకు తన పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.ఎండీ నాజర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.పార్టీలో చేరిన గ్రామస్తులు మాట్లాడుతూ...బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తామని ,రేణికుంట్ల ప్రవీణ్‌కు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## బీరప్పగడ్డ డివిజన్ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఏర్పాటు..

యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తాం..

నూతన కమిటీ సభ్యులు



**బీరప్పగడ్డ,అక్టోబర్16(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా బీరప్పగడ్డ డివిజన్‌కు నూతన యూత్ కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేశారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆమోదంతో, బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగంరెడ్డి ప్రతిపాదన మేరకు నూతన కమిటీని నియమించారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా మునిగల దుర్గా ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాక శరత్,ప్రధాన కార్యదర్శిగా బన్నక్కివిష్ణుకుమార్ నియమితులయ్యారు.ఉపాధ్యక్షులుగా అలగప్పల్లి అభిలాష్,చింత శివ,ఖలశావళి,ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ ముజీబ్,జాయింట్ సెక్రటరీలుగా బుట్టు సందీప్ యాదవ్,పెగియపుతం నిఖిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు.సోషల్ మీడియా కన్వీనర్‌గా నాగంటి చరణ్ తేజ,కార్యవర్గ సభ్యులుగా జోష్వా అంబడిపూడి,చిల్లువేడు సాయిసాత్విక్ నియమితుల య్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మునిగల దుర్గాప్రసాద్‌తో పాటు కమిటీ సభ్యులు మాట్లాడుతూ...తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి,బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగంరెడ్డి,పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నాయకత్వం సూచించే కార్యక్రమాలను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, యూత్ కాంగ్రెస్ అభివృద్ధికి,పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మిత్ర అసోసియేట్స్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిత్రకృష్ణ



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్16(సూర్యరేఖ)** కార్వాన్ భంజావాడి ప్రాంతం లోని మరఠ బస్తీలో కొలువై వున్న తూజాభావాని ఆలయం ప్రాంగణంలో ఆలయ చైర్మన్ పరమేష్ తాండేకర్ పర్యవేక్షణలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసింది.మంటపంలో కొలువై ఉన్న అమ్మవారి సన్నిధిలో శరణావరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మిత్ర అసోసియేట్స్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాలకృష్ణ (మిత్రకృష్ణ)పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మిత్రకృష్ణను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి శాలువాలతో సత్కరించి, వారి చేతుల మీదుగా అమ్మవారికి పూజలు నిర్వహించి.తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ.. .తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం రాజేందర్ యాదవ్,రవీందర్,నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో అమ్మవారి అన్నదాన కార్యక్రమం..

ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చిలుకానగర్,అక్టోబర్16(సూర్యరేఖ)** చిల్కానగర్ ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని,అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. అన్నదానం వంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సేవాభావం,మానవత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అనంతరం గుడి మధుసూదన్ రెడ్డి అమ్మవారి అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయంగా అందించిన రూ.10,000/-ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆటో ట్రాలీ యూనియన్ సభ్యులకు అందజేశారు.అమ్మవారి ఆశీస్సులతో ఇటువంటి ఆధ్యాత్మిక,కార్యక్రమాలు మరెన్నో జరగాలని ఆకాంక్షిస్తూ,కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆటో ట్రాలీ యూనియన్ సభ్యులకు అభినందనలు.ఈ కార్యక్రమంలో చిలుకనగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు విజయవంతం చేశారు.

## రామంతపూర్ చిన్న చెరువు వద్ద ఘనంగా బతుకమ్మ సంబరాలు..

మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు



**రామంతపూర్,అక్టోబర్16(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు రామంతపూర్ చిన్న చెరువు ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గత 33సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈవేడుకల్లో భాగంగా ఈ ఏడాది కూడా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ...బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి,మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ,పూలను పూజిస్తూ కుటుంబాల మధ్య అనుబంధాలను బలోపేతం చేసే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.రామంతపూర్ చిన్న చెరువు ప్రాంతంలో 33ఏళ్లుగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు.తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా,బీజేపీ నాయకులు బుర్ర రాజేశ్వర్,ముత్తినేని జగదీష్,ఇటికల వెంకటేష్,దర్శనాల సుధాకర్, పలుగుల అంజయ్య పటేల్, బొడ్డుపల్లి ముత్యం, బొడ్డుపల్లి ఆనంద్,నాసు సతీష్,మహిళా నాయకురాళ్లు వల్లపు దీపిక యాదవ్,బండి పద్మ, అంబటి భాగ్యలక్ష్మి,తాళ్ల మంగాగౌడ్,సువర్ణ షిండే, వీణ,కీర్తి,కొండేరు స్రవంతి,శీలం సుధా,విజేత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం మంథని మండల కమిటీ ఎన్నిక..




**మంథని,అక్టోబర్16(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమకారుల సంఘం మంథని మండల నూతన కమిటీని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ కావేటి సతీష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షునిగా మంథనికి చెందిన మిరియాల రాంరెడ్డి,ఉపాధ్యక్షులుగా ముస్కే ఈశ్వరమ్మ,జమ్మిడ కొండయ్య,ఆరెల్లి సురేందర్,ప్రధాన కార్యదర్శులుగా కొరవేణ కుమార్,సాదుల శ్రీనివాస్,కార్యదర్శులుగా ఆకుల అరుణ్,కాసిపేట మల్లేష్, సంయుక్త కార్యదర్శిలుగా అక్కపాకలక్ష్మి,ముత్తినేని నరేష్, ప్రచార కార్యదర్శిలుగా దాడి శ్రీనివాస్,కట్టెకోళ్ల విజయ్,కోశాధికారిగా చిదురాల మధుకర్ రెడ్డి, మీడియా ఇన్చార్జిగా ఎస్కే ముజీబ్,లు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం,సంఘం బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## బంగారు మైసమ్మ ఆలయంలో మహా చండీయాగం..



**బెల్లంపల్లి,అక్టోబర్16(సూర్యరేఖ)** బెల్లంపల్లి జాతీయ రహదారి సమీపంలోని బంగారు మైసమ్మ ఆలయంలో మహాచండీయాగం, హోమ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సుల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ గేల్లి రాజలింగం దంపతులు, మల్రాజుల శ్రీనివాసరావు దంపతులు,నాతరి స్వామి దంపతులు,రేణికుంట్ల ప్రవీణ్,దావ రమేష్ పాల్గొన్నారు.అనంతరం వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహా చండీయాగం,హోమాలతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దెర్ల శ్రీనివాస్ నియామకం



**బెల్లంపల్లి,అక్టోబర్16(సూర్యరేఖ)**బీజేపీ ఓబీసీ మోర్చా మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దెర్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి సూచన మేరకు జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వరగౌడ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖేష్ గౌడ్,జిల్లా అధ్యక్షులు అశోక్ వర్ధన్,జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకటకృష్ణ,జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మద్దెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... జిల్లాలో బీజేపీ ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పీజేఆర్ ఫౌండేషన్ బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

విజయారెడ్డి ఆహ్వానం మేరకు వేడుకలకు హాజరు.. ఆటపాటలతో సందడి..





**ఉప్పల్,అక్టోబర్16 (సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొని సందడి చేశారు.పీజేఆర్ కుమార్తె, ఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్ విజయారెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా విజయారెడ్డితో పాటు పలువురు మాజీ కార్పొరేటర్లు, మహిళలతో కలిసి బతుకమ్మ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల మధ్య మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి,తెలంగాణ జానపద గీతాలు ఆలపిస్తూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.పూల పండుగైన బతుకమ్మ ద్వారా తెలంగాణ ఆడపడుచుల ఐక్యత,ఆత్మీయత, సాంస్కృతిక వైభవం మరోసారి ప్రతిబింబించాయి.

## సదాశివునిపాలెం గ్రామంలో రీ-సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన

సబ్ కలెక్టర్



**ఖమ్మం,అక్టోబర్16(సూర్యరేఖ)** సత్తుపల్లి మండలంలోని సదాశివునిపాలెం గ్రామంలో సబ్ కలెక్టర్ రీ-సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న భూసర్వే ప్రక్రియ,భూముల హద్దుల నిర్ధారణ,భూరికార్డుల పరిశీలన మరియు సర్వే పనుల పురోగతిని సమీక్షించారు.అనంతరం రైతులతో ముఖాముఖిగా మాట్లాడి,రీ-సర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.రైతులకు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవాలని,సర్వే సమయంలో ఏవైనా సందేహాలు లేదా భూహద్దులకు సంబంధించిన సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.రీ-సర్వే పనులను పారదర్శకంగా,ఖచ్చితత్వంతో మరియు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పూల పండుగ బతుకమ్మలో సందడి చేసిన మహిళలు..

బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న
ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్,అక్టోబర్16(సూర్యరేఖ)**తెలంగాణ సంస్కృతి ,సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయంలో మహిళలు బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు.మెప్మా,నారాయణఖేడ్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని మహిళలతో కలిసి పండుగ సందడిని పంచుకున్నారు.వివిధ రకాల రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ఐక్యతకు,ప్రకృతి ఆరాధనకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని,మహిళలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, బి.రాజు,షారుఖాన్, సుబుర్,మహేష్ చౌహన్, వివేకానంద,లక్ష్మణ్,ముంతాజ్ సెట్,మొహీద్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు,నారాయణఖేడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండరిరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాహెర్ అలీ,మెప్మా సిబ్బంది, మున్సిపల్ అధికారులు,మహిళా సంఘాల సభ్యులు,పట్టణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు..

పద్మారావుగౌడ్



**సికింద్రాబాద్,అక్టోబర్16(సూర్యరేఖ)** బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని సికింద్రాబాద్ పరిధిలోని అన్ని వార్డుల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్ తెలిపారు. చిలకలగూడలోని చారిత్రక కట్టమైసమ్మ దేవాలయంలో తార్నాక మాజీ కార్పొరేటర్ అలకుంట సరస్వతి హరి కుటుంబ సభ్యులు శుక్రవారం నిర్వహించిన అన్నప్రసాద పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక భక్తుల సౌకర్యార్థం కట్ట మైసమ్మ దేవాలయం వద్ద అన్నప్రసాద పంపిణీ జరిగేలా చొరవ తీసుకుని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సామాల హేమ,కంది శైలజ, అలకుంట సరస్వతి,చైర్మన్ గుంటి కృష్ణ, కార్యనిర్వహణాధికారి మహేందర్ గౌడ్,పలువురు నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి..

విద్యుత్ అంతరాయంతో తీవ్రంగా నష్టపోతున్న రైతాంగం..
నాణ్యమైన విద్యుత్ అందించే రైతాంగాన్ని ఆదుకోవాలి..
సిపిఎం ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ .



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్16 (సూర్యరేఖ)** ఆందోల్ డివిజన్ లోని గ్రామాలలో విద్యుత్ అంతరాయం వలన పంటలు ఎండిపోయి రైతంగం తీవ్రంగా నష్టపోతున్నదని,ఇది చాలా దుర్మార్గమని తక్షణమే నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని జోగిపేట డిఇ శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఒకవైపు ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడక విద్యుత్ మోటార్లపై ఆధారపడి అరకురా పంటలు వేసిన రైతాంగానికి కరెంటు తీవ్రంగా అంతరాయం కలగడంతో పూర్తిగా పంటలు ఎండిపోతున్నాయి. అప్పులు చేసే పంటలు పండించిన రైతన్న కన్నీరు పెట్టే పరిస్థితి ఏర్పడ్డది.కౌలు రైతుల పరిస్థితి చాలా ఇబ్బందికరంగా మారింది.తక్షణమే ప్రభుత్వం రైతంగని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని,సబ్ స్టేషన్ లపై ఉన్నతాధికారులు నిగాపెట్టి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్ సరఫరా చేయించాలని,24 గంటలు ఉచిత కరంట్ అని చెప్పి12 గంటలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.దీని ద్వారా పంటలు తీవ్రంగా ఎండిపోయి రైతన్న నష్టపోయిందని,తక్షణమే రహితంగాని ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శ్రావణ్ రవీందర్ దాస్,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కౌన్సిలర్ మెరుగు రాము పరామర్శ..



**మరిపెడ,అక్టోబర్16(సూర్యరేఖ)** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు గోపాలరావుపేటకు చెందిన కేసోజు సరోజనమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న నాలుగో వార్డు కౌన్సిలర్ మెరుగు రాము శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి మనోధైర్యం కల్పించారు.సరోజనమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ,బాధిత కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షేక్ అఫ్జల్,నాలుగో వార్డు అధ్యక్షుడు షేక్ యాకూబ్ పాషా,యూత్ అధ్యక్షుడు బింటు వినయ్ తదితరులు ఉన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జిగా గంట మనీష్, సబ్జీమండి గంగపుత్ర సంఘం నాయకుల హర్షం..



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్16(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధి సబ్జీమండి ప్రాంతంలోని సబ్జీమండి గంగపుత్ర సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి,దివంగత గంట నరేష్ రుక్మిణి దంపతుల రెండో కుమారుడు గంట మనీష్ జూనియర్ సివిల్ జడ్జిగా నియమితులు అయ్యారు.జూనియర్ సివిల్ జడ్జిగా గంట మనీష్ కావడం పట్ల సబ్జీమండి గంగపుత్ర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దోర్తుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఆనందేసి వేణుబాబు,ఉపాధ్యక్షులు నాస నర్సింగ్ రావు,గుడిమణి కేశవులు,ఆర్.కె.భగవాన్,ఆర్.కె. మైసయ్య,కె.అంజయ్య,జి.హరిచరణ్ తదితరులు గంట మనీష్ ను అభినందనలు తెలిపారు.ఈ సందర్భముగా సంఘం నాయకులు మాట్లాడుతూ...పట్టుదల,కృషి,తండ్రి ఆశయాల సాధనకు అంకితభావంతో ముందుకు సాగిన మనీష్ న్యాయమూర్తిగా ఎంపిక కావడం గంగపుత్ర సమాజానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. సామాజికంగా,విద్యాపరంగా ఉన్నత స్థానాలను అధిరోహించాలనే యువతకు గంట మనీష్ విజయం స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు.ఆయన సాధించిన ఈ ఘనత తమ సంఘానికి ఎంతో ఆనందాన్ని,గర్వాన్ని కలిగించిందని తెలిపారు.ఈ సందర్భంగా మనీష్కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో న్యాయరంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ప్రజలకు న్యాయసేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.

## తాగునీటి ఇబ్బందుల పరిష్కారానికి చర్యలు..

మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్‌రెడ్డి
ప్రజల నీటి అవసరాలకు మోటార్ ఏర్పాటు..
మరిపెడ11వ వార్డులో మోటార్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్‌రెడ్డి



**మరిపెడ,అక్టోబర్16(సూర్యరేఖ)** ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు.మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని11వ వార్డులో ప్రజల నీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన మోటార్‌ను శుక్రవారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు. 11వ వార్డులో నీటి అవసరాల కోసం మోటార్‌ను ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ సత్యవతి యుగంధర్,మాజీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షుడు భాషిపంగు రవికాంత్,కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు భాషిపంగు సైదులు,మున్సిపల్ బాధ్యుడు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ఆహ్వానం..





**రాజేంద్రనగర్,అక్టోబర్16(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఇందిరాగాంధీ సొసైటీ,పంచముఖి ఆంజనేయస్వామి మందిరం సమీపంలో ఈనెల 17వ తేదీ శనివారం సాయంత్రం 5గంటలకు నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌ను నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.జయ భవాని దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందజేశారు.అన్నదానం మహాదానమని,ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మానవ సేవలో అత్యున్నతమైనదని నిర్వాహకులు పేర్కొన్నారు.అన్నదాన కార్యక్రమంలో భక్తులు,స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అన్నదానం చేసే వారిపై అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 17న శనివారం సాయంత్రం 5 గంటలకు ఇందిరాగాంధీ సొసైటీలోని పంచముఖి ఆంజనేయ స్వామి మందిరం సమీపంలో మహా అన్నదాన కార్యక్రమం జరగనుంది.అన్నదాతగా మధు సింహ వ్యవహరిస్తుండగా,జయ భవాని దుర్గామాత కమిటీ సభ్యులు కార్యక్రమ ఏర్పాట్లు చేస్తున్నారు.

## 170మంది స్వాములతో దివ్యజ్యోతి శబరిమల మహాపాదయాత్ర..కొత్తూరులో అయ్యప్ప స్వాములకు అన్నదానం

మెడికల్ కిట్ అందజేత..



**రాజేంద్రనగర్, అక్టోబర్16 (సూర్యరేఖ)** దివ్యజ్యోతి శబరిమల మహా పాదయాత్రలో భాగంగా 170మంది స్వాములతో ముత్యంరెడ్డి గురుస్వామి నేతృత్వంలో చేపట్టిన యాత్ర బృందాన్ని కొత్తూరులో మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్ కలిశారు.ఈ సందర్భంగా స్వాములను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి,వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.శబరిమల అయ్యప్పస్వామి దర్శనం కోసం భక్తిశ్రద్ధలతో పాదయాత్ర చేపట్టిన స్వాముల యాత్ర నిర్విఘ్నంగా సాగాలని,అయ్యప్పస్వామి ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. యాత్రలో పాల్గొంటున్న స్వాముల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి మెడికల్ కిట్‌ను అందజేశారు.పాదయాత్రలో స్వాములు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా పద్మావతి పాపయ్యయాదవ్ మాట్లాడుతూ...అయ్యప్ప స్వాముల సేవలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని,వారి యాత్ర సురక్షితంగా,విజయవంతంగా పూర్తికావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## నవరాత్రి పూజలో భాగంగా సమ్మక్క సారక్క దేవాలయంలో ప్రత్యేక పూజలు..

పూజారి రెడ్డిపల్లి శశికల,నరసింహులు



**శివంపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలశీలోని లక్ష్మాపూర్ గ్రామ శివారు దగ్గర దట్టమైన అడవి ప్రాంతంలో వెలసిన సమ్మక్క సారక్క దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సమ్మక్క సారక్క దేవాలయంలో ప్రత్యేక పూజలు పూజారి రెడ్డిపల్లి శశికళ నర్సింలు పుణ్య దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు.

## ముదిరాజ్ సంఘం బలోపేతానికి కొత్త అడుగులు..

పట్టణ అధ్యక్షుడిగా రాజలింగు..ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్



**మందమర్రి,అక్టోబర్16(సూర్యరేఖ)** ముదిరాజ్ కుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, కుల సభ్యుల అభివృద్ధికి కృషి చేసే దిశగా మంచిర్యాల జిల్లాలో నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కులపెద్దల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పాత కమిటీలను రద్దు చేస్తూ కొత్త కమిటీలను నియమిస్తున్నారు. ఈ క్రమంలో మందమర్రి పట్టణ ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడిగా నెల్లి రాజలింగు ముదిరాజ్‌ను,ప్రధాన కార్యదర్శిగా కట్ల శ్రీనివాస్ ముదిరాజ్‌ను ఎంపిక చేశారు. జిల్లా అభ్యర్థులు గరిగంటి కొమురయ్య,యువజన అధ్యక్షుడు గరిగె సుమన్ పట్టణంలోని ముదిరాజ్ కులస్తుల అభిప్రాయాలను సేకరించిన అనంతరం ఈ నియామకాలు చేపట్టారు. నూతన బాధ్యులకు నియామక పత్రాలను అందజేశారు. పట్టణంలో త్వరలో పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేసి,సంఘ కార్యకలాపాలను విస్తృతం చేయాలని జిల్లా ప్రతినిధులు సూచించారు. ముదిరాజ్ కులస్తుల ఐక్యతకు ప్రాధాన్యమిస్తూ, సభ్యుల సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం నూతన నాయకత్వం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## మేడ్చల్ గడిమైసమ్మ ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు..

శ్రీసరస్వతీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు..

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖగాయని వీణ, సంగీత దర్శకుడు భవానిశంకర్



**మేడ్చల్,అక్టోబర్16(సూర్యరేఖ)** మేడ్చల్ పట్టణంలోని ప్రసిద్ధ గడిమైసమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆరో రోజు గడిమైసమ్మ అమ్మవారు శ్రీసరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది. ఈ సందర్భంగా ప్రముఖజానపద గాయని వీణ,సంగీత దర్శకుడు, గాయకుడు భవానిశంకర్ కుటుంబ సమేతంగా గడిమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... మేడ్చల్ గడిమైసమ్మతల్లి ఎంతో మహిమాన్వితమైన అమ్మవారని పేర్కొన్నారు. అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని,అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ ముందస్తు సన్నాహాలు..





అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి..

తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,అక్టోబర్16(సూర్యరేఖ)** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో జీహెచ్ఎంసీ మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ డివిజన్లకు చెందిన పార్టీ నాయకులతో ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు,ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం,అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించడం వంటి అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందుగానే పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కార్యాచరణరూ పొందించుకోవాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో అర్హులైన పట్టభద్రులను గుర్తించి,వారికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎవరూ అర్హత ఉన్నప్పటికీ ఓటు హక్కుకు దూరం కాకుండా నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటరు నమోదు కేవలం ఎన్నికల ప్రక్రియలో భాగం మాత్రమే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించే ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారు. డివిజన్ స్థాయిలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అలాగే శక్తి కేంద్రాలు,బూత్ స్థాయిలో నాయకులు,కార్యకర్తలకు అప్పగించాల్సిన బాధ్యతలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి బూత్ పరిధిలో పట్టభద్రుల వివరాలను సేకరించి,అర్హులైన వారిని గుర్తించి నమోదు ప్రక్రియకు సహకరించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ముందునుంచే ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి నాయకుడు,కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మైలార్‌దేవ్‌పల్లి,కాటేదాన్ డివిజన్లకు చెందిన బీజేపీ నాయకులు పాల్గొని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు ,ఓటరు నమోదు కార్యక్రమం,బూత్ స్థాయి బాధ్యతలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాండు యాదవ్,అడికే జనార్ధన్,శ్రీకాంత్ రెడ్డి,వి.లక్ష్మి,నవారు మురళీధర్ రెడ్డి,సి.రమణ,బి.నర్సింహ,కె. బాబు,నర్సిరెడ్డి, అంజమ్మ, రాజు,ఎ.శివ,మధుసూదన్ రెడ్డి,రామకృష్ణ, రాజకుమార్,సురేష్ యాదవ్, రవి, నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

# బాబుల్ రెడ్డినగర్‌లో దుర్గామాత మండపాన్ని సందర్శించిన తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు..





అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభం

**రాజేంద్రనగర్,అక్టోబర్16(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డి నగర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ దుర్గామాత అమ్మవారి మండపాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిభావంతో,ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐకమత్యం,సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించే కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు రాజు స్వామి,సంతు గౌడ్,రమేష్ రెడ్డి,గోపాల్ నాయక్, మధుసూదన్ రెడ్డి,కృష్ణ నాయక్,శ్రీకాంత్ రెడ్డి,అడికే శివ,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలి..

నూతన మండల కమిటీ సభ్యులకు ఘన సన్మానం..



**జన్నారం,అక్టోబర్16(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో కమిటీల పనితీరు,ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నందునాయక్ మాట్లాడుతూ..గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కమిటీ సభ్యుడు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా అవగాహన కల్పించడంతో పాటు,ప్రజలకు పార్టీ నాయకులు,కార్యకర్తలు అండగా నిలవాలని సూచించారు. నూతనంగా నియమితులైన మండల కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేస్తూ,గ్రామాల్లో కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు,ప్రజల సమస్యలను పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన మండల కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

# ఘనంగా రాంపురం శ్రీగంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు..

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన,నవగ్రహ పూజ,అభిషేకం..

అమ్మవారిని దర్శించుకున్న గ్రామ ప్రజలు,భక్తులు..

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామంలో భక్తిమయ వాతావరణం..



**మరిపెడ,అక్టోబర్16(సూర్యరేఖ)** మరిపెడ మండలం రాంపురం గ్రామంలోని శ్రీగంగమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.మాజీ ఎంపీటీసీ కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారికి కుంకుమార్చన,నవగ్రహ పూజ,అభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పూజలు భక్తిశ్రద్ధలతో కొనసాగగా,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి,కుంకుమార్చనతో భక్తులు పూజలు చేశారు.నవగ్రహ పూజలో పాల్గొని కుటుంబాల సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు,ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కొమ్ము నరేష్ మాట్లాడుతూ...ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు గ్రామ ప్రజల మధ్య ఐక్యత,సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు.మన సంస్కృతి,సంప్రదాయాలను పరిరక్షిస్తూ వాటి గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజలందరినీ ఒకచోట చేర్చి ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.శ్రీగంగమ్మతల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలతో రాంపురం గ్రామంలో భక్తిమయ వాతావరణం నెలకొంది.గ్రామ మహిళలు,గ్రామ పెద్దలు,ప్రజలు,మిత్రులు ,శ్రేయోభిలాషులు,అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రావుల రంజిత్ రెడ్డి,రాంపల్లి రవి,కొమ్ము చంద్రశేఖర్,10వ వార్డు సభ్యురాలు ఎడ్ల రంగమ్మ నరసయ్య,9వ వార్డు సభ్యురాలు వీరగాని శ్రీలక్ష్మి రమేష్,5వ వార్డు సభ్యురాలు పోడేటి సంధ్య సతీష్,అనుముల నాగిరెడ్డి,వీరగాని వెంకన్న,గోనే మహేష్,గంగరబోయిన రమేష్,రాంపెల్లి చిన్న వెంకన్న,సిలువేరు మహేష్,యాదవ సంఘం తరఫున కొమ్ము అవిలయ్య,వల్లపు లింగయ్య,కొమ్ము ఉప్పలయ్య,కొమ్ము రమేష్, మహిళలు,గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల ప్రతి ఓటరు వివరాలు జాబితాలో ఉండాలి..





జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,అక్టోబర్16(సూర్యరేఖ)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు జాబితాలో ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 2,3, 18వార్డులలో గల పోలింగ్ కేంద్రాలను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఈనెల 15,16 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరిగిందని,వలస, డబుల్,మృతి చెందిన ఓటర్ల వివరాలను పరిశీలించి నిబంధనల ప్రకారం జాబితా నుండి తొలగించడం జరిగిందని తెలిపారు.ఈ క్రమంలో అర్హత గల ఓటర్ల వివరాలు తొలగించినట్లయితే సంబంధిత వ్యక్తుల నుండి ఫారం 6ద్వారా దరఖాస్తు స్వీకరించి, వివరాలను పరిశీలించి జాబితాలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.అక్టోబర్ 1వ తేదీ నాటికి 18సంవత్సరాలు పూర్తి చేసుకుని అర్హత గల ఓటర్ల వివరాలు జాబితాలో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మ్యాపింగ్ కాని,అనమలిస్ జాబితాలోని దాదాపు 1లక్ష 70వేల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయగా 1లక్ష 64 వేల మంది నుండి ధ్రువపత్రాలు స్వీకరించడం జరిగిందని తెలిపారు.జాబితాలో అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఉండాలని,అనర్హుల వివరాలు ఉండకూడదని తెలిపారు.ప్రత్యేక శిబిరాల తేదీలలో బూత్ స్థాయి అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారని, ఓటర్లకు ఏమైనా సందేహాలు,సమస్యలు ఉన్నట్లయితే సంప్రదించి పరిష్కరించుకోవాలని తెలిపారు.అంతకుముందు క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండలిని మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మున్సిపాలిటీలు,గ్రామాలలో అవసరమైన లైటింగ్,పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.దసరా ఉత్సవాలలో భాగంగా దుర్గామాత మండళ్ల ఏర్పాటులో భాగంగా అవసరమైన పోలీస్,రెవెన్యూ, విద్యుత్ సంబంధిత శాఖల అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 25,12,13వార్డులలో గల పోలింగ్ కేంద్రాలను మండల తహసిల్దార్ కృష్ణతో కలిసి సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు

## నార్సింగి కిష్టయ్య మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు..

ప్రజా సేవలో ఆయన చేసిన కృషి మరువలేనిది..

మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నివాళులు..

కుటుంబ సభ్యులకు పరామర్శ



**మెదక్ జిల్లా,పాపన్నపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** పాపన్నపేట మండలం నార్సింగి గ్రామ మాజీ సర్పంచ్,బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నీలగిరి కిష్టయ్య మృతి పార్టీకి తీరని లోటని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు.గ్రామ మాజీ సర్పంచ్‌గా,పార్టీ నాయకుడిగా కిష్టయ్య అందించిన సేవలను ఈ సందర్భంగా ఆమె స్మరించుకున్నారు. శుక్రవారం నార్సింగి గ్రామంలో నిర్వహించిన కిష్టయ్య అంత్యక్రియలకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హాజరయ్యారు.ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కిష్టయ్య ఆత్మకుశాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.కిష్టయ్య మృతి పట్ల పార్టీ నాయకులు, గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన కుటుంబానికి ఈ కష్ట సమయంలో మనోధైర్యం కలగాలని పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుమ్మరి జగన్, సర్పంచులు మల్లేశం,సాయిరెడ్డి,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుబేరుడు,నాయకులు దుర్గయ్య, బాబాగౌడ్,గోపాల్,అనిల్‌రెడ్డి,బద్రి మల్లేశం, ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్,వెంకట్ రాములు,దండోల్ల సామెల్,నర్సింలు,మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొని కిష్టయ్యకు నివాళులర్పించారు.

## కల్లూరు ఆసుపత్రికి కాయకల్ప అవార్డు.. రూ.1లక్ష నగదు బహుమానం,సంబరాలలో హాస్పటల్ సిబ్బంది..

హాస్పటల్ పర్యవేక్షణ,నిత్యం ఆరోగ్య సేవలో,డాక్టర్ కె.రంజిత్ కుమార్



**ఖమ్మం,అక్టోబర్16(సూర్యరేఖ)** కల్లూరు వైద్య విధాన పరిషత్ ప్రాంతీయ వైద్యశాలకు కాయకల్ప అవార్డు మరియు రూ.లక్ష నగదు బహుమతి అధికారులు ప్రకటించి నట్లు కల్లూరు ఆసుపత్రి అధికారి ,ప్రత్యేక షుగర్,బిపి పాయిజన్ ప్రత్యేక వైద్య నిపుణులు రంజిత్ తెలిపారు 2024- 25 సంవత్సరానికి గాను ఆసుపత్రిలోనే బెడ్లు పరిసరాల పరిశుభ్రత శానిటేషన్ మందుల నిల్వలు అగ్ని ప్రమాద జాగ్రత్తలు సిబ్బంది పర్యవేక్షణ, భోజనం అందించే విధానం ,రికార్డులు నిర్వహణ,పరిశీలన సిబ్బంది పనితీరు,ప్రయోగశాల పరీక్షలు,ఆసుపత్రిలో సిబ్బంది పనితీరు,పలు రకాల పనుల సేవలను వైద్య విధాన పరిషత్ రాష్ట్ర సిబ్బంది అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి అవార్డు,నగదు బహుమతి,ప్రశంసా పత్రాన్ని ప్రకటించారు. అదేవిధంగా 2027జనవరిలో జరిగే కాయకల్ప కార్యక్రమానికి కూడా ప్రత్యేక బహుమతిని అందుకునేందుకు రోజువారి పరిశీలనలు పర్యవేక్షణలు చేస్తున్నట్లు డాక్టర్ రంజిత్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 250మంది పలు రకాల వ్యాధులకు సంబంధించిన వ్యాధిగ్రస్తులు సేవలను పొంది విముక్తి పొందుతున్నారు. ఆసుపత్రిలో ప్రత్యేక గైనకాలజిస్ట్ భాగం జనరల్ సర్జన్,షుగర్ బిపి,పాయిజన్ పలు రకాల ప్రత్యేకవైద్యులు అందుబాటులో ఉన్నట్లు ఆసుపత్రి అధికారి తెలిపారు.పరిసర గ్రామాల ప్రజలు ఉచిత సేవలను వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అధికారి రంజిత్,అశోక్, నిఖిత,పర్యావరణ పరిరక్షణ బాధ్యులు రాధిక సమిష్టి కృషితో అవార్డు అందుకున్నట్లు సూపర్డెంట్, పర్యవేక్షకులు రంజిత్ తెలిపారు.కాయకల్పలో రాష్ట్రస్థాయిలో కల్లూరు ఆసుపత్రి విజేతగా నిలిచిందని వివరించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్,కమిషనర్ జి. సాయికృష్ణారెడ్డి,సర్పంచులు పలు శాఖల అధికారులు తదితరులు వారిని హర్షిస్తూ అభినందించారు.

## ఈశ్వరాలయంలో వైభవంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు..

సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు అమ్మవారి దివ్య దర్శనం..

భక్తిపారవశ్యంలో కుంకుమార్చన..కనుల పండువగా పల్లకిసేవ



**పాపన్నపేట,అక్టోబర్16 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం యూసుఫ్‌పేట గ్రామంలోని ఈశ్వరాలయ ప్రాంగణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీసరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు.అమ్మవారి మనోహరమైన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకోగా,ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో పులకించిపోయింది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రమేష్ శర్మ వేదమంత్రోచ్ఛరణల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిపూర్వకంగా కుంకుమార్చన చేశారు.అమ్మవారి అనుగ్రహం తమ కుటుంబాలపై ఉండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రత్యేకంగా ప్రార్థించారు.అనంతరం భజన పాటలు,అమ్మవారి నామస్మరణలు,భక్తుల జయజయధ్వానాల మధ్య పల్లకిసేవ వైభవంగా సాగింది.పల్లకిసేవలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన మహిళలు, భక్తులు కుంకుమార్చనలో పాల్గొని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలతో యూసుఫ్‌పేట గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# 100 బృందాలు..3,000 మంది సిబ్బందితో అర్ధరాత్రి ఆపరేషన్ కవచ్ విస్తృత నాకాబందీ..





### పోలీసుల అదుపులో 725వాహనాలు డిటైన్..48 మంది అనుమానితులు

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్16(సూర్యరేఖ)** నగరంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనరేట్ పరిధిలో అర్ధరాత్రి వేళ పోలీసులు ఆపరేషన్ కవచ్ పేరిట నాకాబందీ తనిఖీలు నిర్వహించారు.ఈనెల 15న గురువారం అర్ధరాత్రి 1గంట నుంచి తెల్లవారుజామున 3గంటల వరకు నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద చేపట్టిన ఈ ఆపరేషన్లో 100కు పైగా బృందాలు,దాదాపు 3వెల మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.సిటీ కమిషనరేట్ వ్యాప్తంగా జరుగుతున్న తనిఖీలను హైదరాబాద్ సీపీ శ్రీవీసీ సజ్జనర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.చంద్రాయణగుట్ట పరిసరాల్లో కాలినడకన తిరిగి వాహనాల తనిఖీలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన,అనంతరం మైలార్ దేవులపల్లి మెహఫిల్ హోటల్ సమీపంలో,ఆరాంఘర్,ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంషాబాద్ సతమ్రాయ్ వద్ద,అత్తాపూర్ పోలీసులు నిర్వహించిన హైదర్ గూడ పిల్లర్ నెం.133 వద్ద,బండ్లగూడ,రాజేంద్రనగర్ ప్రాంతాల్లో వాహన తనిఖీలను పరిశీలించి అధికారులకు తగిన మార్గదర్శకాలు అందించారు.ఈ ప్రత్యేక డ్రైవ్లో నిబంధనలు ఉల్లంఘించిన మొత్తం 725వాహనాలను పోలీసులు డిటైన్ చేయగా,48 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.5మైనర్ డ్రైవింగ్ కేసులు,1ఆయుధం,2 గంజాయి సంబంధిత కేసులతో సహా పలు ఇతర కేసులు నమోదయ్యాయి.జోన్ల వారీగా పరిశీలిస్తే..గోల్కొండ జోన్లో అత్యధికంగా 213వాహనాలు డిటైన్ కాగా,ఒకరిని అదుపులోకి తీసుకున్నారు.ఇక్కడ 2 మైనర్ డ్రైవింగ్,ఒక గంజాయి కేసు నమోదైంది.శంషాబాద్ జోన్లో 182వాహనాలను డిటైన్ చేశారు.చార్మినార్ జోన్లో 127వాహనాలను డిటైన్ చేసి,ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు ఒక ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు.రాజేంద్రనగర్ జోన్లో 100 వాహనాలను డిటైన్ చేసి,21 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు; ఇక్కడ ఒక గంజాయి కేసు,ఒక డ్రంక్ అండ్ డ్రైవ్,23 ఈ-పెట్టీ కేసులు నమోదయ్యాయి.సికింద్రాబాద్ జోన్లో 45వాహనాలు డిటైన్ కాగా, 2మైనర్ డ్రైవింగ్, ఒక కాపా కేసు నమోదైంది.ఖైరతాబాద్ జోన్లో 40 వాహనాలు,జూబ్లీహిల్స్ జోన్లో 18వాహనాలను డిటైన్ చేసి,23మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.జూబ్లీహిల్స్లో ఒక మైనర్ డ్రైవింగ్,8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.ఈ సందర్భంగా సీపీ శ్రీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ...నేరస్థులు పోలీసుల నిఘా నుంచి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్లను వంచడం,అక్షరాలు కనిపించకుండా చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.దీనివల్ల వారు తీవ్రమైన నేర కేసుల్లో చిక్కుకునే ప్రమాదం ఉందన్నారు.నంబర్ ప్లేట్లను ఉద్దేశపూర్వకంగా మార్చే వారిపై చీటింగ్,ఫోర్జరీ వంటి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.రవాణాశాఖ నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్లను స్పష్టంగా ఉంచుకోవాలని,వాహనం నడుపుతూ ఇయర్ఫోన్లు ధరించకూడదని,వాహన సంబంధిత ధ్రువపత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. నగరంలో ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు,వాహనాలు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు,నేరాల నియంత్రణకు పౌరులంతా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆపరేషన్ కవచ్ తనిఖీల్లో అదనపు సీపీలు ఎం.శ్రీనివాసులు (క్రైమ్స్),తఫ్సీర్ ఇక్బాల్ (లా అండ్ ఆర్డర్),జాయింట్ సీపీ డి.జోయల్ డెవిస్ (ట్రాఫిక్),డీసీపీలు ఆర్.వెంకటేశ్వర్లు,ఎస్.చైతన్య కుమార్,కిరణ్ ఖారే,కె.శిల్పవల్లి, ఎస్.శ్రీనివాస్,జె.రాఘవేందర్ రెడ్డి, ఎ.రమణారెడ్డి, బి.రాజేష్,కె. వెంకటలక్ష్మి,లావణ్యానాయక్ జాదవ్ తదితర ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కుమ్మరిగూడెంలో ఎస్సీ,బీసీలకు స్మశాన వాటికకీ ప్రత్యేక స్థానం కేటాయించాలి..

### రోడ్డు ఇరువైపులా స్మశాన వాటిక చాలా ఇబ్బందికరంగా ఉంది..

### మంత్రి దామోదర్ రాజనర్సింహకి విజ్ఞప్తి..





**అందోల్ ప్రతినిధి,అక్టోబర్16 (సూర్యరేఖ)**అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కుమ్మరిగూడెంలో ఎస్సీ,బీసీలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. ఎవరైనా మరణిస్తే వారిని సాయిబాన్ పేటకు వెళ్లే రహదారి పక్కన పూల్చి పెడుతున్నారు. జోగిపేట్ నుండి సాయిబాన్ పేట గ్రామానికి వెళ్తున్నటువంటి ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా మారుతుందని,అంతేకాకుండా కుమ్మరిగూడెం చెందిన ఎస్సీ,బీసీ గ్రామ ప్రజలు మాకు స్మశాన వాటిక లేక చాలా ఇబ్బందులు పాల్పడుతున్నామని, ఇక్కడ గ్రామ ప్రజలు వారి ఆవేదన వ్యక్తపరిచారు. ఎలాగైనా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాకు స్మశాన వాటికకి స్థలం కేటాయించాలని వారు మొరపెట్టుకున్నారు. 5వ వార్డ్ కౌన్సిలర్ కొత్తగొల్ల మాధవి శ్రీనివాస్ యాదవ్,6వ వార్డు కౌన్సిలర్ రాచకొండ జ్యోతిప్రదీప్ గౌడ్,లు ఈ స్మశాన వాటిక పైన మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి ఎస్సీ,బీసీ స్మశాన వాటికకీ స్థలం ఏర్పాటు చేయాలని కోరారు.

## మూల నక్షత్ర వేళ..దుర్గమ్మ సన్నిధిలో చిన్నారులకు అక్షర శ్రీకారం

### అన్నదానంతో తహసిల్దార్ సేవాస్ఫూర్తి..




**మందమర్రి,అక్టోబర్16(సూర్యరేఖ)** విద్యకు ఆది అక్షరం..జ్ఞానానికి తొలి అడుగు.. అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాసం చిన్నారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపింది.మూల నక్షత్ర యుక్త శుభవేళను పురస్కరించుకుని రామకృష్ణాపూర్ పట్టణం క్యాతన్పల్లి సూపర్ బజార్ సెంటర్లోని దుర్గాదేవి మండపం శుక్రవారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.విగ్రహదాత, అన్నప్రసాద దాత మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ--సుమతి దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత సామూహిక అక్షరాభ్యాసం,దేవీ భాగవత పారాయణం,మహా అన్నప్రసాద కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.చిన్నారుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అనే సందేశంతో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షర శ్రీకారం చుట్టించారు.దుర్గాదేవి ఆశీస్సులతో పిల్లలు విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్నారుల తొలి అక్షరాలకు అమ్మవారి ఆశీస్సులు తోడైతే వారి జీవితాల్లో జ్ఞానజ్యోతి ప్రకాశిస్తుందనే విశ్వాసంతో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన దేవీ భాగవత పారాయణం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది. అమ్మవారి నామస్మరణలు,పూజా కార్యక్రమాలతో మండప ప్రాంగణం భక్తిమయంగా మారింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు మహా అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

### సేవలో సంతృప్తి..ఆధ్యాత్మికతలో ఆనందం

దైవభక్తిని సేవాభావంతో మేళవిస్తూ మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ అక్షరాభ్యాసం,అన్నప్రసాద వితరణ చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతోపాటు చిన్నారుల్లో విద్య పట్ల ఆసక్తిని ప్రోత్సహిస్తాయని అభిప్రాయపడ్డారు.భక్తి, సేవ, విద్య అనే మూడు ఆశయాలను ప్రతిబింబించిన ఈ వేడుక మండప ప్రాంగణంలో ఆధ్యాత్మిక సందడిని నింపింది.ఈ కార్యక్రమంలో దుర్గాదేవి కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిక్కడపల్లిలో అక్రమ నిర్మాణంపై జీహెచ్ఎంసీ కొరడా.!

### అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అదనపు అంతస్తు స్లాబ్ తొలగింపు.



**హైదరాబాద్,అక్టోబర్16(సూర్యరేఖ)** ముషీరాబాద్ సర్కిల్ పరిధిలోని చిక్కడపల్లిలో అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన అదనపు అంతస్తు నిర్మాణంపై జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు.అక్రమంగా నిర్మిస్తున్న అదనపు అంతస్తు స్లాబ్ను అధికారుల సమక్షంలో తొలగించి కూల్చివేత చర్యలు చేపట్టారు.జోనల్ కమిషనర్ మధు,సీసీపీ ఆదేశాల మేరకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్,సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్యతో పాటు జీహెచ్ఎంసీ సిబ్బంది ఈ చర్యల్లో పాల్గొన్నారు. పోలీసు బందోబస్తు, విజిలెన్స్ అధికారుల పర్యవేక్షణలో కూల్చివేత ప్రక్రియను నిర్వహించారు.నగరంలో భవన నిర్మాణ అనుమతులను ఉల్లంఘిస్తూ అదనపు అంతస్తులు నిర్మించే వారిపై అధికారులు చర్యలు తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు జీహెచ్ఎంసీ అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి శ్రీపాల్‌రెడ్డి పరామర్శ..

### బానోత్ తులచ్య భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులు..

### కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి..



**మరిపెడ,అక్టోబర్16(సూర్యరేఖ)** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కూన్యా తండాకు చెందిన బానోత్ తులచ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్‌రెడ్డి శుక్రవారం కూన్యా తండాకు చేరుకుని మృతుడి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తులచ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ,కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆప్తుడిని కోల్పోయిన కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.ఆయన వెంట బానోత్ అన్వేష్,బానోత్ వెంకన్న,శంకర్ తదితరులు ఉన్నారు.

## పోతన్ శెట్టిపల్లి కార్యదర్శి ప్రమోదకు ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు..

### మెదక్ సమీకృత కలెక్టరేట్‌లో ఘనంగా'9వ జాతీయ పోషణ్ మాసం' ముగింపు వేడుకలు..

### కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్న ప్రమోద..



**మసాయిపేట, అక్టోబర్16 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ్ మాసం -2026 ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా జిల్లాలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించిన వారికి పురస్కారాలు అందజేశారు.ఇందులో భాగంగా మాసాయిపేట మండలం పోతన్ శెట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో విశేష ప్రతిభ కనబరిచిన పంచాయతీ కార్యదర్శి ప్రమోద బెస్ట్ పంచాయతీ సెక్రటరీ అవార్డుకు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనంతరం పోతన్ శెట్టిపల్లి కార్యదర్శి ప్రమోదకి కలెక్టర్ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు.గ్రామాల్లో సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మరియు పోతన్ శెట్టిపల్లి గ్రామాభివృద్ధిలో ఆమె చూపిన చొరవ,అంకితభావాన్ని ఈ సందర్భంగా అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ పురస్కార ప్రధానోత్సవ మరియు ముగింపు కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమభార్గవి,డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గణేశ్వర్,అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి,మరియు మెదక్,రామాయంపేట్ సిడిపిఓలతో పాటు మహిళా సంక్షేమశాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బెస్ట్ పంచాయతీ సెక్రటరీ అవార్డును గెలుచుకున్న ప్రమోదకి పలువురు ఉన్నతాధికారులు, సహోద్యోగులు మరియు పోతంశేటిపల్లి గ్రామ ప్రజలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## పట్టభద్రులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి..

**తల్లాడ తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి సూచన**



**ఖమ్మం,అక్టోబర్16(సూర్యరేఖ)** తల్లాడ మండల పట్టబద్రులందరూ తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తల్లాడ తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి సూచించారు.శు క్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా డిగ్రీ పట్టా పొందిన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లులందరూ ఓటు హక్కు చేసుకోవాలని వెల్లడించారు.

## పంట రుణబీమాతో రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా.

**రైతు మృతి చెందడంతో భార్యకు రూ.2లక్షల బీమా చెక్కు అందజేత..**



**జన్నారం,అక్టోబర్16(సూర్యరేఖ)**మరణించిన రైతు కుటుంబానికి పంట రుణబీమా ఆర్థిక భరోసాగా నిలిచింది.మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని జివ్వగూడ గ్రామానికి చెందిన శనిగరపు మహేష్ ఏడీసీసీ బ్యాంకులో పంట రుణం తీసుకొని, బీమా ప్రీమియం చెల్లించాడు.ఇటీవల ఆయన మృతి చెందడంతో,బీమా నిబంధనల ప్రకారం ఆయన భార్యకు రూ.2లక్షల బీమా చెక్కును అందజేశారు. శుక్రవారం పొనకల్ పీఏసీఎస్ చైర్మన్ అల్లం రవి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఈ చెక్కును అందించారు.ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ అల్లం రవి మాట్లాడుతూ...బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకునే రైతులు బీమా ప్రాముఖ్యతను గుర్తించి, సంబంధిత నిబంధనల ప్రకారం బీమా సౌకర్యాన్ని పొందాలని కోరారు.అనుకోని పరిస్థితుల్లో రైతుకు ఏదైనా జరిగితే,బీమా కుటుంబానికి ఆర్థికంగా కొంత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్,పొనకల్ రెండో వార్డు సభ్యుడు పిల్లి మల్లయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

**ఆల్విన్ కాలనీ,శంషిగూడ డివిజన్లలో వేడుకలకు ఏర్పాట్లు**



**శేరిలింగంపల్లి,అక్టోబర్16(సూర్యరేఖ):** దసరా,బతుకమ్మ పర్వదినాలను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ,శంషిగూడ డివిజన్ల పరిధిలోని మహిళా నాయకురాళ్లకు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ చేతుల మీదుగా సారెగా చీరలను పంపిణీ చేశారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంస్కృతి,సంప్రదాయాలు,ఆచారాలను గౌరవిస్తూ మహిళలు బతుకమ్మ,దసరా పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా జరుపుకునే బతుకమ్మ ఉత్సవాల కోసం ఆల్విన్ కాలనీ,శంషిగూడ డివిజన్ల పరిధిలోని అంబిర్ చెరువు కట్టపై,శివమ్మ కాలనీ రామాలయం వద్ద మహిళలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బతుకమ్మ,దసరా ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ అందరికీ బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండాలి..

**అనర్హుల వివరాలు తొలగించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**బెల్లంపల్లి,అక్టోబర్16(సూర్యరేఖ)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2, 3,18వ వార్డుల పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సతీష్‌తో కలిసి సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ..ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అక్టోబర్ 15,16తేదీల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు.వలస వెళ్లిన,రెండుసార్లు నమోదైన,మరణించిన ఓటర్ల వివరాలను పరిశీలించి నిబంధనల ప్రకారం తొలగింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడితే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని,అక్టోబర్ 1నాటికి 18 ఏళ్లు నిండిన అర్హులకు ఓటరుగా నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనర్హుల పేర్ల తొలగింపునకు ఫారం-7ద్వారా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.జిల్లాలో మ్యాపింగ్ కాని, అనుమానాస్పద వివరాల జాబితాలో ఉన్న సుమారు 1.70లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయగా, 1.64 లక్షల మంది నుంచి ధ్రువపత్రాలు స్వీకరించినట్లు వెల్లడించారు.ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు,ఫిర్యాదులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

**బతుకమ్మ,దసరా పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి..**

అంతకుముందు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని తహసీల్దార్ సతీష్‌తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మున్సిపాలిటీలు,గ్రామాల్లో అవసరమైన లైటింగ్,పారిశుద్ధ్య ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.దుర్గామాత మండపాల ఏర్పాటుకు సంబంధించి పోలీస్,రెవెన్యూ,విద్యుత్ శాఖల అనుమతులను నిబంధనల మేరకు జారీ







చేసినట్లు పేర్కొన్నారు.అనంతరం బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని25, 12,13వ వార్డుల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ కృష్ణతో కలిసి సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..





**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా పూల పండుగ..**

**ఆటపాటలతో సందడి చేసిన పోలీసు కుటుంబాలు**

**మెదక్ జిల్లా,అక్టోబర్16(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల మధ్య పోలీసు అధికారులు,సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పండుగ సంబరాలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు.జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు, ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు.

**పూల అందాలతో..ఆటపాటల సందడి**

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను సుందరంగా అలంకరించారు.సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి జానపద గీతాలు ఆలపిస్తూ,కోలాటాలు ఆడుతూ వేడుకల్లో సందడి చేశారు.మహిళల ఆటపాటలు,బతుకమ్మ పాటలతో జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

**పోలీసు కుటుంబాల్లో ఆనందోత్సాహాలు..**

నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసు అధికారులు,సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పోలీసు కుటుంబాల మధ్య ఆత్మీయత,ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల విశిష్టతను భావితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించారు.సంప్రదాయబద్ధంగా సాగిన బతుకమ్మ సంబరాలు పోలీసు కుటుంబాల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఐపీఎస్, డీఎస్పీ ప్రసన్న కుమార్,సీఐలు సందీప్ రెడ్డి,జార్జ్, కృష్ణమూర్తి,శైలేందర్,రామకృష్ణ,మహిళా పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు ఊరటనిచ్చే సుప్రీం తీర్పు అభినందనీయం..

**కాంగ్రెస్ నేత గజరే కిషన్**

**ప్రైవేటు మెడికల్,ఇంజనీరింగ్ కాలేజీ ఫీజులపై సుప్రీం సీరియస్..**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్16(సూర్యరేఖ)** ప్రైవేట్ మెడికల్,ఇంజనీరింగ్ కాలేజీలు కోర్సు మధ్యలో ఏకపక్షంగా ఫీజులు పెంచడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించిందని,అది విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు ఊరటనిచ్చే తీర్పని,ఆతీర్పు అభినందనీయం అని కార్వాన్ నియోజక వర్గం జియాగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజరే కిషన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గజరే కిషన్ మాట్లాడుతూ...ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు,వారి కుటుంబాలకి ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు అత్యున్నత ధర్మాసనం కీలక తీర్పు వెలువరించిందన్నారు. విద్యార్థులు కాలేజీలో ప్రవేశం పొందే ముందే ఆయా కోర్సుల పూర్తి కాలానికి సంబంధించిన ఫీజు ఎంత ఉంటుందనేదానిపై స్పష్టమైన వివరాలు ఇవ్వాలని స్పష్టం



చేసిందన్నారు.విద్యార్థి కళాశాలలో జాయిన్ అయిన తర్వాత ఫీజులు పెంచడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుబట్టినదన్నారు. కేవలం అత్యవసర, అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే ఫీజుల పెంపునకు అవకాశం ఉంటుందని తేల్చి చెప్పేసిందని,ఈ తీర్పు విద్యార్థులకు ఊరటగా నిలుస్తోందని జియాగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజరే కిషన్ పేర్కొన్నారు.

# పూల పండుగ బతుకమ్మకు కలెక్టరేట్‌లో ఘన స్వాగతం.

ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం బతుకమ్మ..

పండుగ వైభవాన్ని భావితరాలకు అందించాలి:

కలెక్టర్ ప్రతిమాసింగ్

ఆటపాటలతో హోరెత్తిన కలెక్టరేట్ ప్రాంగణం..

బతుకమ్మల అలంకరణలో డీఆర్‌డీఓకు ప్రథమ స్థానం..జిల్లా సంక్షేమ శాఖకు ద్వితీయ స్థానం



**మెదక్ జిల్లా,అక్టోబర్16(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో అంబరాన్నంటాయి.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శు క్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు పూల పరిమళాలు,మహిళల ఆటపాటలు,సంప్రదాయ గీతాలతో కన్నుల పండువగా సాగాయి.రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు కలెక్టరేట్ ప్రాంగణానికి ప్రత్యేక శోభను తీసుకురాగా,మహిళల ఉత్సాహంతో పండుగ వాతావరణం వెల్లివిరిసింది.

**పూలలో ప్రకృతి అందాలు..బతుకమ్మలో తెలంగాణ వైభవం**

వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు,ఐకేపీ,మెప్మా మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం గౌరీమాతకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి,బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా తిరుగుతూ సంప్రదాయ పాటలు ఆలపించారు.మహిళల ఆటపాటలు,కోలాటాలు, బతుకమ్మ గేయాలతో కలెక్టరేట్ ప్రాంగణమంతా సందడిగా మారింది.జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, అదనపు కలెక్టర్ నగేష్ గౌరీమాతకు పూజలు నిర్వహించి వేడుకల్లో పాల్గొన్నారు.వివిధ శాఖల ఆధ్వర్యంలో రూపొందించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.బతుకమ్మల అలంకరణలో డీఆర్‌డీఓ విభాగానికి ప్రథమ స్థానం,జిల్లా సంక్షేమ శాఖకు ద్వితీయ స్థానం లభించాయి.

**మహిళలను శక్తి స్వరూపిణులుగా గౌరవించడం తెలంగాణ సంస్కృతి..**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ...పూలను దైవాలుగా కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే విశిష్టమైన పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు.మహిళలను శక్తి స్వరూపిణులుగా గౌరవించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని అన్నారు.బతుకమ్మ పండుగ మహిళల ఆత్మీయతకు,ప్రకృతిపై ప్రేమకు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పే బతుకమ్మ,బోనాలు వంటి పండుగల ఔన్నత్యాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఇలాంటి వేడుకలు మన సంస్కృతిని కాపాడటంతో పాటు మహిళల్లో ఐక్యత, ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

**విద్యుత్ దీపాల వెలుగుల్లో పండుగ శోభ..**

సాయంత్రం నుంచి రాత్రి వరకు సాగిన బతుకమ్మ సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.నూతన సంప్రదాయ దుస్తుల్లో,అందంగా అలంకరించుకుని బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలతో కలెక్టరేట్ ప్రాంగణం కళకళలాడింది.విద్యుత్ దీపాల వెలుగుల్లో రంగురంగుల పూల బతుకమ్మలు కనువిందు చేశాయి.ఎటుచూసినా బతుకమ్మ పాటలు,ఆటలు, మహిళల సందడితో పండుగ వాతావరణం నెలకొంది.ప్రభుత్వ శాఖల అధికారులు,మహిళా ఉద్యోగులు, ఐకేపీ,మెప్మా మహిళా సంఘాల సభ్యులు సమిష్టిగా పాల్గొనడంతో జిల్లా స్థాయి బతుకమ్మ వేడుకలు విజయవంతంగా ముగిశాయి. కార్యక్రమానికి హాజరై వేడుకలను విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులు,మహిళలు,అధికారులకు జిల్లా యంత్రాంగం తరఫున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గమాత దేవాలయం వద్ద అన్నదానం..

అన్నదాత బుద్దుల బిక్షపతి



**శివంపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని దొంతి గ్రామంలో పురాతన దేవాలయమైన దుర్గమాత దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వార్డు మెంబర్ బుద్ధుల బిక్షపతి దేవాలయాన్ని రంగులతో విద్యుత్ దీపాలతో అలంకరించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదానం నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా అన్నదాత బుద్దుల బిక్షపతి తెలియజేశారు.అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఉండి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని పూజించడం జరిగింది అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి గ్రామంలోని గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## రాజేంద్రనగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

సీపీఐ,భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వేడుకలు



**రాజేంద్రనగర్,అక్టోబర్16 (సూర్యరేఖ)**భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ),భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) రాజేంద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో సీపీఐ మండల కార్యాలయం ఏ.ఆర్.దేవరాజ్ భవన్ సమీపంలో బతుకమ్మ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,మండల మహిళా సమాఖ్య కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ పండుగ విశిష్టతను చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు జే.ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జె.విజయ ఆనంద్ గౌడ్,మండల బీసీ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు సదానంద్ గౌడ్,మనోజ్, భారత జాతీయ మహిళా సమాఖ్య మండల అధ్యక్ష,కార్యదర్శులు కన్యగారి లక్ష్మి,మునేశ్వరి,మండల కార్యాలయ కార్యదర్శి జి.సత్యం,ఏఐటీయూసీ మండల అధ్యక్ష,కార్యదర్శులు సలీం,సయ్యద్ కాజా,మండలంలోని వివిధ శాఖల కార్యదర్శులు పాండు,శ్రీరాములు,సాబీర్,సరూప,వాణి,హుస్సేన్ భాయ్,శాంతమ్మతో పాటు శ్రీను,జంగయ్య, మౌనిక,జ్యోతి, శాలిని,మధు, సునీత,సుజాత తదితరులు పాల్గొన్నారు.మండలంలోని పార్టీ మహిళలు పెద్ద ఎత్తున హాజరై బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,భారత జాతీయ మహిళా సమాఖ్య మండల ప్రధాన కార్యదర్శి కన్యగారి లక్ష్మి కార్యక్రమ వివరాలను వెల్లడించారు.

## జనసేన విజయమే లక్ష్యంగా పనిచేయాలి..

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పవన్ కల్యాణ్ సూచన



**మందమర్రి,అక్టోబర్16(సూర్యరేఖ)** జనసేన పార్టీ బలోపేతానికి క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.శుక్రవారం జనసేన మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి,రాష్ట్ర యువజన విభాగం హై పవర్ కమిటీ సభ్యుడు మాయ రమేష్ పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రానున్న జడ్పీటీసీ,ఎంపీటీసీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని పవన్ కల్యాణ్ సూచించినట్లు మాయ రమేష్ తెలిపారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి,ప్రజల విశ్వాసాన్ని పొందాలని పేర్కొన్నారు.పదవుల కోసం కాకుండా ప్రజల కోసం చేసే పోరాటమే నిజమైన రాజకీయ సేవ అని మాయ రమేష్ అన్నారు.పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ,ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## నేడు గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్,అక్టోబర్16(సూర్యరేఖ)** గగన్‌పహాడ్ సెక్షన్‌లో విద్యుత్ సామర్థ్య తనిఖీ పనుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి.హర్షవర్ధన్ తెలిపారు.ఇందిరాగాంధీ సొసైటీ) సబ్-స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 12:00గంటల నుండి 12:30 గంటల వరకు

**హౌసింగ్ సొసైటీ ఫీడర్ పరిధిలో..**

వెంకటేశ్వరకాలనీ,శ్రీరామ్‌నగర్,లంబాడి బస్తీడ పారిశ్రామిక ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## షాబాజ్‌గూడలో డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం..



**సికింద్రాబాద్,అక్టోబర్16(సూర్యరేఖ)** వారాసిగూడ షాబాజ్‌గూడలోని అల్ సఫా వెనుక రోడ్డు,సామి మసీదు ఎదురుగా ఉన్న రోడ్డులో డ్రైనేజీ నీరు పొంగిపొర్లడం,మ్యాన్‌హోళ్లలో చెత్త పేరుకుపోవడం వంటి సమస్యలపై స్థానికులు చేసిన విజ్ఞప్తికి జీఎస్ఆర్ టీమ్‌కు చెందిన సద్దాం భాయ్ స్పందించారు.టి.రామేశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో గురువారం జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులు సంయుక్తంగా ఆయా ప్రాంతాల్లో పర్యటించి మ్యాన్‌హోళ్లు,డ్రైనేజీ వ్యవస్థలు,నాలా గోడలను పరిశీలించారు. వాటర్‌వర్క్స్ డీజీఎం షంషేర్,మేనేజర్లు కుశాల్, సలీమ్ సమస్యలపై తక్షణమే స్పందించి,దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టడంతో పాటు పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేయించారు.దీంతో స్థానికులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న అధికారులకు, సహకరించిన సద్దాం భాయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశివగిరి మణికంఠక్షేత్రం గుడి ప్రతిష్ట మహోత్సవం..

భక్తులుతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా



**ఖమ్మం,అక్టోబర్16(సూర్యరేఖ)** తల్లాడ మండలం నూతన కల్ గ్రామంలో శ్రీశివగిరి మణికంఠ క్షేత్రం గుడి ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా భక్తులుతో కలిసి పూజా కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవ ర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు వేదమం త్రాలతో మేళతాళాలతో, కుంభాభి షేకం,ప్రత్యేక పూజాలు నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, నూతన్ కల్ సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు నెంబర్స్, గ్రామస్తులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళా, నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## బాన్సువాడ పట్టణంలో స్వీట్ షాపులు, బేకరీలపై తనిఖీలు..



**కామారెడ్డి,అక్టోబర్16(సూర్యరేఖ)** భారతీయ స్వీట్లు మరియు బేకరీ ఉత్పత్తులపై ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ఫుడ్ సేఫ్టీ అధికారి విక్రమ్ ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలోని పలు స్వీట్ షాపులు మరియు బేకరీలలో తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా పలు ఆహార వ్యాపార సంస్థలు ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్ / లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించడం జరిగింది.అలాగే పలు పరిశుభ్రత లోపాలు కూడా గుర్తించారు.తనిఖీలలో అనుమానాస్పదంగా ఉన్న ఆహార నమూనాలను అక్కడికక్కడే సేకరించి విశ్లేషణ నిమిత్తం ల్యాబొరేటరీకి పంపడం జరిగింది. పరిశుభ్రత పాటించని మరియు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ /రిజిస్ట్రేషన్ లేని ఆహార వ్యాపార నిర్వాహకులకు నోటీసులు జారీ చేయడం జరిగింది.ప్రజలు పరిశుభ్రత పాటించే దుకాణాల నుండి మాత్రమే ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని, అలాగే కొనుగోలు చేసే ముందు లేబుల్స్ ను సరిగ్గా చదివి తెలుసుకోవాలని సూచించారు.

## మోతె శోభన్ రెడ్డిని కలిసిన మేడ్చల్ ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ నాయకులు..

ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ



**మేడ్చల్,అక్టోబర్15(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల కమిటీ సభ్యుడు మోతె శోభన్ రెడ్డిని మేడ్చల్ ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ నాయకులు టీజీసీఎంఎఫ్‌సీ మేడ్చల్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఆరె పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కలిశారు.ఈ సందర్భంగా ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయనకు వివరించి,వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ...ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి,ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.దీనిపై మోతె శోభన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ,ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.దీంతో ఆటో యూనియన్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరె పవన్ కళ్యాణ్,ఆరె.మధుకర్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు,పంజగరి ఆంజనేయులు, ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎర్ర విజయ్ రావు,ఉపాధ్యక్షుడు ఓంరాజ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలి..

బిఆర్ఎస్ నాయకులు మంద భవానిజగన్



**సికింద్రాబాద్,బౌద్ధనగర్16(సూర్యరేఖ)** బౌద్ధనగర్ వెల్ఫేర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆర్గనైజర్ మాజీ కార్పొరేటర్ కంది నారాయణ అధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ నాయకులు కారుడు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి,ఎస్టి,బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా మంద భవానిజగన్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్. రాము,పాకసాయి,ఆమంచ రామకృష్ణ,ఘూటర్ సాయి,సాయి ప్రసాద్,ఒగ్గు శ్రీధర్.గబ్బెట రాజు, సంజయ్,సుజిత్ ,ప్రహలడ్,తౌటం సతీష్,తిరుమల రవి,తిండిగల శ్రీకాంత్,తిరుమల సంతోష్ వల్లపు మురళి,తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికలకు బీజేపీ ముందస్తు సన్నాహక సమావేశం..

పట్టభద్రుల ఓటరు నమోదు,ఎన్నికల కార్యాచరణపై చర్చ..



**రాజేంద్రనగర్,అక్టోబర్16(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి మైలార్‌దేవ్‌పల్లి,కాటేదాన్ డివిజన్ల అధ్యక్షుడు గోద పాండుయాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ,అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించడం,ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణ, నాయకులు,కార్యకర్తలు చేపట్టాల్సిన బాధ్యతలపై చర్చించారు.పట్టభద్రుల ఓటరు నమోదుపై అర్హులకు అవగాహన కల్పించి,నమోదు ప్రక్రియను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ వెంకటరమణ,జిల్లా కౌన్సిల్ సభ్యుడు కే.శ్రీకాంత్ రెడ్డి,బీజేపీ జిల్లా నాయకులు నవారు మురలీధర్ రెడ్డి,బొమ్మరాజు నరసింహ,నర్సిరెడ్డి,డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికె జనార్దన్,జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉడుత లక్ష్మి,నాగమణి, అంజమ్మ,లక్ష్మి, డివిజన్ నాయకులు రాజు స్వామి,కోవ్వకుల బాబు, అడికె శివ, రాజ్ కుమార్, రామకృష్ణ,వెంకటరమణ, శంకర్,రాంబాబు,మధుసూదన్ రెడ్డి,శంకర్ రెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బతుకమ్మ కానుకగా చీరలు పంపించేసిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త



**శివంపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో బతుకమ్మ పండుగ సందర్భంగా తాజా మాజీ జడ్పిటిసి ప్రభ మహేష్ గుప్త చేరలో పంపిణీ చేయడం జరిగింది.బతుకమ్మ కానుక ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మహేష్ గుప్తా మాట్లాడుతూ... తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## సమృద్ధిగా వర్షాలు కురవాలని ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

ప్రార్థనల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ,మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి,అక్టోబర్16(సూర్యరేఖ):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఈద్గా వద్ద సమృద్ధిగా వర్షాలు కురవాలని ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ,తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో కురవక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.సమృద్ధిగా వర్షాలు కురవాలని ,ప్రజా శ్రేయస్సు కోసం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ,రైతులకు మేలు జరగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.వాతావరణ మార్పులు,ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాలు సరిగా కురవకపోవడంతో ఏర్పడిన ఇబ్బందులు తొలగిపోవాలని,ప్రకృతి అనుకూలించి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.అల్లా దయతో ప్రజలందరికీ మంచి జరగాలని,సమాజంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ప్రార్థించినట్లు గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,ముస్లిం సోదరులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండే ప్రాంతాలు..



**బండ్లగూడ,అక్టోబర్16 (సూర్యరేఖ)** హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ వై.రమేష్ కుమార్ తెలిపారు.ఈ సెక్షన్ పరిధిలో కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఛార్జింగ్,నిర్వహణ పనుల నిమిత్తం ఉదయం10:30 గంటల నుండి 11:00 గంటల వరకు కాళీమందిర్ ఫీడర్ పరిధిలో సింధు లోయ,సంజ్ఞ గాంధీనగర్,భవానీకాలనీ, బైరాగిగూడ, శివసాయినగర్,సుబ్రహ్మణ్యకాలనీ,రంగారెడ్డికాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకోని, గంధంగూడ గృహాలు,12:00గంటల నుండి12:30గం వరకు

**హైదర్‌షాకోట్ ఫీడర్ ప్రభావిత ప్రాంతాలు..**

వెంకటేశ్వరావుకాలనీ,డైమండ్ వ్యాలీ,ప్రస్తానగర్,తిరుమలగార్డెన్,రాధరీట్స్ ఫేజ్-××,పావని హార్మోనీ విల్లాస్,సాయిశక్తిఅపార్ట్‌మెంట్స్, హెచ్ఆర్,12:00 గంటల నుండి 12:30గం వరకు మాధవినగర్ ఫీడర్ కేంద్రీయ విహార్,ఎస్సీ బస్తీ,హైదర్‌షాకోట్ గ్రామం, మాధవినగర్,శ్రీరామ్ నగర్,బృందావన్ కాలనీ, 16:00 గంటల నుండి 16:30 గంటల వరకు

**స్నేహిత హిల్స్ ఫీడర్ పరిధిలో..**

స్నేహిత హిల్స్ ఫేజ్-ఱ,ఫేజ్-, బ్రాడ్‌వేరీ హోటల్,స్టోనేజ్ అపార్ట్‌మెంట్స్ ,ఇండియన్ స్కూల్,రాయల్ ఓక్ ఫర్నిచర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరానిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## గడల శ్రీనివాసరావును గెలిపించండి..

జనసేన అధినేత పవన్ కళ్యాణ్




**కామారెడ్డి,అక్టోబర్16(సూర్యరేఖ)** తెలంగాణ రాజకీయాల్లో జనసేన పార్టీ తన కార్యకలాపాలను వేగవంతం చేస్తోంది.ఖమ్మం, నల్గొండ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన అధినేత,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో 'గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్'ప్రచార రథాన్ని ప్రారంభించారు.జనసేన అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ పార్టీ శ్రేణులకు సూచనలు చేశారు.ఈ ప్రచార వాహనం ద్వారా పట్టభద్రులు,యువత సమస్యలను తెలుసుకుని ప్రజాసేవకు ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణలో పార్టీ బలోపేతంపై జనసేన దృష్టి సారించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. నల్గొండ వరంగల్ ఖమ్మం జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గాడాల శ్రీనివాసరావును గెలిపించాలని ఆయన పట్టభద్రులను మరియు పార్టీ శ్రేణులను కోరారు

## మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ దేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ





**శివంపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** శివ్వంపేట మండల కేంద్రంలోని దుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆశ్వయుజ శుద్ధ షష్ఠి,మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని అమ్మవారు సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.అర్చకులు రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో కలశారాధన, గణపతి పూజ,కుంకు మార్చన,అష్టోత్తర శతనామావళి, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.అలాగే శివ్వంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సరస్వతీదేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు.సరస్వతీ దేవి అనుగ్రహంతో విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దుర్గాభవాని ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకైన నివాస ప్రాంతంలో అక్రమ బాణాసంచా నిల్వపై మంగళ్హాట్ పోలీసుల దాడి..

10లక్షల విలువై న సరుకు జప్తు,నిందితుడు అరెస్ట్..





**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్16 (సూర్యరేఖ)** జనసమ్మర్ధమున్న నివాస ప్రాంతంలో ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా భారీ ఎత్తున బాణాసంచా నిల్వ ఉంచారన్న కచ్చితమైన సమాచారం మేరకు మంగళ్హాట్ పోలీసులు దాడి చేశారు.రహీంపురాలోని జాలీ హనుమాన్ దేవాలయం ఎదురుగా ఉన్న ఒక నివాస గృహంలో ఈ తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో ఎలాంటి రక్షణ చర్యలు పాటించకుండా,సంబంధిత అధికారుల నుండి చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రాలు,లైసెన్స్ లేకుండా ప్రమాదకర రీతిలో నిల్వ ఉంచిన వివిధ రకాల బ్రాండెడ్ బాణాసంచా నిల్వలను పోలీసులు గుర్తించారు.జనసందడి ఉన్న ప్రాంతంలో భారీగా పేలుడు పదార్థాలు నిల్వ చేయడం వల్ల స్థానికుల ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశం ఉండటంతో పోలీసులు తక్షణమే చర్యలు చేపట్టారు.ఈ వ్యవహారంపై మంగళ్హాట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని మంగళ్హాట్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర పేర్కొన్నారు.నిందితుడి పేరు ఎం.కిషోర్ లాల్ 38,వృత్తి వ్యాపారం,నివాసం జాలీ హనుమాన్ దేవాలయం ఎదురుగా,రహీంపురా,మంగళ్హాట్ గా పేర్కొంటూ స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు వెల్లడించారు.10లక్షలు పలు రకాల బ్రాండెడ్ బాణాసంచా పెటెలు,మల్టీ షాట్స్,సౌండ్ బాంబులు,చిచ్చుబుడ్లు,భూచక్రాలు,రాకెట్లు మరియు దీపావళి గిఫ్ట్ ప్యాక్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడి కుల్సుంపుర ఏసీపీ తిరుపతి పర్యవేక్షణలో మంగళ్హాట్ ఎస్ఐలు ఎస్.నరేష్,ఆంజనేయులు,ఏఎస్ఐ పద్మారావు, కానిస్టేబుల్ అరవింద్ దాడిలో పాల్గొన్నారు.

## ఖాదీరాబాద్ బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ సుజాత ఎల్లయ్యను పరామర్శ.

బిఆర్ఎస్ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉదయ్ బాబు మోహన్



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్16 (సూర్యరేఖ)** ఆందోల్ నియోజకవర్గం వట్టపల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ సుజాత ఎల్లయ్య అనారోగ్యం కారణంగా హాస్పటల్లో చికిత్స పొంది ఇంటికి వచ్చారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్పోరేషన్ బిఆర్ఎస్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.ఏలాంటి ఆపద వచ్చిన అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని ఆయన కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఆయనను పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉదయ్ బాబు మోహన్,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఇండియా కూటమి రాహుల్ గాంధీ ఆరోపణ అర్థరహిత్యం..

ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ పై ఆరోపణలు మానుకోవాలి..

ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చంటి ప్రభు.



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్16 (సూర్యరేఖ)**ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ పై ఇండియా కూటమి తప్పుడు ఆరోపణలు అర్థవహితమైనవని సంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి ప్రభు పేర్కొన్నారు.శుక్రవారం జోగిపేట పట్టణంలో ఉన్న సహకార సంఘం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సర్ పై ఆరోపణలు చేయడం అవివేకమే అవుతుందని విమర్శించారు.దేశంలో మోడీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూడలేకనే సర్ ప్రక్రియను ఇండియా కూటమి ముందేసుకుందన్నారు.సర్ పై తప్పుడు ప్రచారం చేసేందుకు ఓట్లు తొలగిస్తున్నట్లు ప్రచారం చేస్తుందన్నారు.మోడీ పాలనలో ప్రజలు ఆనందంగా ఉండటాన్ని జీర్ణించుకోలేని ఇండియా కూటమి చిచ్చు పెట్టేందుకు పథకం రచించుతున్నట్లు విమర్శించారు. అవినీతి మచ్చలేని నాయకుడిగా ఎదుగుతున్న మోడీని బదునాం చేసేందుకు కుట్రలు చేస్తున్నట్లు విమర్శించారు.బిజెపి వైపు ప్రజలు ఉన్నారని, చెప్పడానికి ఇటీవల నాలుగు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు.ఓటమిని జీర్ణించుకోలేని ఇండియా కూటమి చీఫ్ ఎన్నికల అధికారిని తొలిగించాలనటం విడ్డురమ్మన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకం చేతిలో పట్టుకొని అత్యున్నతమైన న్యాయస్థానాన్ని ముట్టడించే ప్రయత్నం చేయడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు.ఆయనకు రాజ్యాగపై ఏ మేరకు అవగాహన ఉందో స్పష్టమైందన్నారు. సవరణ ప్రక్రియ2002లో కాంగ్రెస్ హయాంలో జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఆర్.ప్రభాకర్ గౌడ్,గాజుల నవీన్, బాజీ కౌన్సిలర్ గాజుల అనిల్,ప్రభాస్,కడల రాములు,నవాబుగారి భూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జైభజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోమం,అన్నదానం..

నవరాత్రి ఉత్సవాల్లో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్సిళ్ల పంపిణీ..

బంపర్ లక్కీడ్రాలో బైక్ గెలుచుకునే అవకాశం.!





**సికింద్రాబాద్,అక్టోబర్16(సూర్యరేఖ)** బాబూజీనగర్ సవరాల బస్తీలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జైభజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరాహి కన్స్ట్రక్షన్స్‌కు చెందిన సాయికృష్ణ నేతృత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రతిరోజూ తెల్లవారుజామున 4గంటలకు హోమ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు.

**విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్సిళ్ల పంపిణీ..**

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరాహి కన్స్ట్రక్షన్స్ బిల్డర్ సాయికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్సిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు .విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు యాదమ్మ,రేణుక పాల్గొని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.

**భక్తుల కోసం బంపర్ లక్కీడ్రా.!.**

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వాహకులు భక్తుల కోసం ప్రత్యేక బంపర్ లక్కీడ్రాను ఏర్పాటు చేశారు. కేవలం రూ.100టోకెన్‌తో లక్కీడ్రాలో పాల్గొని బూర్గమాన్ బైక్‌ను గెలుచుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు.డ్రాలో విజేతగా నిలిచిన వారికి బైక్‌ను బహుమతిగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.భక్తులు,స్థానిక ప్రజలు ఈ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొని లక్కీడ్రా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు

## శ్రీమహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు..

బుద్వేల్‌లో వైభవంగా నవరాత్రి ఉత్సవాలు..

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సురేష్ దంపతులు



**రాజేంద్రనగర్,అక్టోబర్16(సూర్యరేఖ)** బుద్వేల్ టీచర్స్‌కాలనీలోని శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. 6వ రోజు అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సురేష్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.శ్రీమహాలక్ష్మీదేవి ఆశీస్సులతో అందరికీ సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..



**రాజేంద్రనగర్, అక్టోబర్16 (సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పరిపాలన భవనం ఆవరణలో తొలుత విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సతీమణి అల్దాస్ భారతి,విశ్వవిద్యాలయ మహిళా అధికారులు గౌరమ్మకి పూజలు నిర్వహించారు.తర్వాత మహిళా అధికారులు, మహిళా ఉద్యోగులు ఆడుతూ..పాడుతూ బతుకమ్మ సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## చిక్కడపల్లిలో అక్రమ నిర్మాణంపై జీహెచ్‌ఎంసీ కొరడా.!

అదనపు అంతస్తు స్లాబ్ తొలగింపు.. అధికారుల సమక్షంలో కూల్చివేత



**ముషీరాబాద్,అక్టోబర్16(సూర్యరేఖ )** ముషీరాబాద్ సర్కిల్ పరిధిలోని చిక్కడపల్లి ప్రాంతంలో అక్రమంగా అదనపు అంతస్తు నిర్మిస్తున్నట్లు గుర్తించిన జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు.అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తు నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో,నిర్మాణంలోని స్లాబ్‌ను తొలగించి కూల్చివేత చర్యలు చేపట్టారు.జోనల్ కమిషనర్ మధు,సీసీపీ ఆదేశాల మేరకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్,సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్యతో పాటు జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఈ చర్యల్లో పాల్గొన్నారు. పోలీసు బందోబస్తు,విజిలెన్స్ అధికారుల పర్యవేక్షణ మధ్య కూల్చివేత కార్యక్రమాన్ని నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. నగరంలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

## సికింద్రాబాద్ రైల్ నిలయంలో దసరా పూజలు..



**సికింద్రాబాద్,అక్టోబర్16(సూర్యరేఖ)** సికింద్రాబాద్ రైల్ నిలయంలోని 7వ అంతస్తులో ఉన్న ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ &టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ కార్యాలయంలో దసరా పూజలు భక్తిశ్రద్ధలతో,పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ సెల్ సికింద్రాబాద్ జాయింట్ సెక్రటరీ ఎం.రవి కుమార్,సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు టి.ధర్మారావు మరియు ఎం.చంద్రమోహన్, జూనియర్ ఇంజనీర్లు కుమారి వెనిలా,కుమారి శ్రీవిద్య,అనిల్ రెడ్డి,అలాగే శీలం మధుకర్ మరియు ఇతర సిబ్బంది హాజరయ్యారు.టి.ధర్మారావు వేడుకల నిర్వహణ ఘనంగా నిర్వహించడానికి సహకరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు మరియు సిబ్బంది మధ్య ఐక్యత,సామరస్యం, స్నేహభావాన్ని పెంపొందించింది.దసరా శుభ సందర్భంగా అందరూ పండుగ స్ఫూర్తిని పంచుకుంటూ, సుఖసంతోషాలతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

## మాసాయిపేట తహసీల్దార్ కార్యాలయంలో వైభవంగా బతుకమ్మ సంబరాలు:

పాల్గొన్న తహసీల్దార్ జ్ఞానజ్యోతి,వివిధ శాఖల అధికారులు

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంలా నిలిచిన వేడుకలు..

సబ్బండ వర్గాల చేతుల్లో వెలిగిన ప్రకృతి పండుగ






**మాసాయిపేట,అక్టోబర్16,(సూర్యరేఖ)** మాసాయిపేట తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.మండల తహసీల్దార్ జ్ఞానజ్యోతి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది,మండలంలోని వివిధ శాఖల అధికారులు మరియు స్థానిక మహిళలు కలిసి ఈ వేడుకలను అత్యంత కోలాహలంగా నిర్వహించారు.తెలంగాణ అస్తిత్వానికి,ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ కార్యాలయ ప్రాంగణమంతా గునుగు, తంగేడు,చామంతి,బంతి వంటి తీరొక్కపూలతో అమర్చిన బతుకమ్మలతో కనువిందుగా మారింది.ఈ సందర్భంగా తహసీల్దార్ జ్ఞానజ్యోతితో పాటు మండలంలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు,జీపీఓలు,వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు మరియు స్థానిక మహిళలు ఎంతో ఉల్లాసంగా,ఉత్సాహంగా వేడుకల్లో భాగస్వాములయ్యారు.సబ్బండ వర్గాల ఆత్మీయ కలయికతో,మహిళలంతా ఒకరిచేతులు ఒకరు కలుపుతూ ఆడిపాడారు.చప్పట్ల చప్పుడు, కోలాటాల సవ్వడితో ఆ ప్రాంతమంతా మార్మోగింది. మట్టి వాసనలను,మనుషుల బంధాలను ముడివేసే మన సంస్కృతిని ప్రతిబింబిస్తూ,అందరూ కలిసికట్టుగా జానపద గీతాలను ఆలపిస్తూ గౌరమ్మను కొలిచిన తీరు అక్కడ చేరిన వారందరిలోనూ పండుగ సంతోషాన్ని నింపింది.ఈ వేడుకల సందర్భంగా తహసీల్దార్ జ్ఞానజ్యోతి మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు,మహిళల ఆత్మగౌరవానికి నిలువుటద్దం బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో అధికారులంతా ఒకే తాటిపైకి వచ్చి,మన మూలాలను చాటిచెప్పేలా ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం గర్వకారణంగా ఉందన్నారు.ఈ పూల పండుగ మండల ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు,ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలను నింపాలని ఆకాంక్షిస్తూ,ప్రజలందరికీ దసరా మరియు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పంచాయతీరాజ్ అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నేత్రానందంగా శ్రీ శివగిరి మణికంఠ పుణ్యక్షేత్రం ప్రతిష్ఠా మహోత్సవం

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక పూజలు

ప్రధాన ఆకర్షణగా 365 మహాలింగాలు..13 వేల మందికి పైగా భక్తులకు మహా అన్నప్రసాదం



**ఖమ్మం,అక్టోబర్ 16 (సూర్యరేఖ):** ఖమ్మం జిల్లాలోని నూతనకల్ గ్రామంలో శ్రీ శివగిరి మణికంఠ పుణ్యక్షేత్రం ప్రతిష్ఠా మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. తల్లాడ,కల్లూరు మండలాల పరిధిలో తొలి అయ్యప్ప దేవాలయంగా ఏర్పాటైన ఈ పుణ్యక్షేత్రంలో స్వామివారి ప్రతిష్ఠా కార్యక్రమం భక్తులకు నేత్రానందాన్ని కలిగించింది. ఈ మహోత్సవంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు వేదమంత్రోచ్చారణలు,మేళతాళాలు,పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో కుంభాభిషేకం,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పుణ్యక్షేత్రంలో ప్రతిష్ఠించిన 365 మహాలింగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. మహోత్సవం సందర్భంగా మిట్టపల్లి,నూతనకల్ గ్రామాలు స్వామియే శరణమయ్యప్ప అనే శరణుఘోషతో మార్మోగాయి. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలధారులు,భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 13 వేల మందికి పైగా అయ్యప్ప మాలధారులు,భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ లోకకల్యాణం కోసం ఆలయాల నిర్మాణం ఎంతో ప్రాముఖ్యత కలిగినదని,ప్రతి ఒక్కరూ తమ తమ మత సంప్రదాయాలను గౌరవిస్తూ ఇష్టదైవాలను భక్తితో పూజించుకోవాలని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని,సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివగిరి మణికంఠ క్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు యాదగిరి నాగ బ్రహ్మచార్యులు గిరి అయ్యగారు,ఆలయ కమిటీ చైర్మన్ గుర్రాల రమణారెడ్డి,వేద పండితులు,అయ్యప్ప మాలధారులు,భక్తులు,పరిసర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్‌లో మహిళల సౌకర్యాలకు పరిశీలన..

శ్మశానవాటికలో సీసీ రోడ్డుపై ఎమ్మెల్యే ఆరా





**నారాయణఖేడ్, అక్టోబర్16( (సూర్యరేఖ)** పండుగ వేళ మహిళలకు సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దృష్టి సారించారు. ఇందులో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 11వ వార్డులో బతుకమ్మ ఘాట్ మెట్లను,శ్మశానవాటికలో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన సందర్శించి పరిశీలించారు. బతుకమ్మ వేడుకల్లో మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఘాట్ వద్ద అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందంగా జరుపుకునేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. అనంతరం శ్మశానవాటికలో పూర్తయిన సీసీ రోడ్డు పనులను పరిశీలించి,ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పండరి రెడ్డి,తాహెర్ అలీ,బి.రాజు,సుబుర్ మహేష్ చౌహన్, షారుఖ్ ఖాన్,రుక్మిణి గోపాల్ రెడ్డి,విజయ్ బుజ్జి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ,స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ:

సిఈ ఎల్.గోపయ్య

బతుకమ్మ వేడుకలు మహిళలకు పెద్ద పండుగ:

టీజీఎస్పీడీసీఎల్ మహిళా ఉద్యోగ సంఘం నేత తులసి నాగరాణి

విద్యుత్ రాజేంద్రనగర్,సైబర్ సిటీ సర్కిల్ కార్యాలయాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

బతుకమ్మ ఆట,పాటలు ఆడి పాడిన మహిళ అధికారులు నాగతులసి,విజయలత,నాగమణి, మంజుల,లు



**మెహదీఎట్నం,అక్టోబర్16((సూర్యరేఖ)**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక అని టీజీఎస్పీడీసీఎల్ ఆర్ జోన్ సీఈ ఎల్.గోపయ్య అన్నారు. శుక్రవారం మెహదీపట్నం నానల్ నగర్ చౌరస్తాలోని విద్యుత్ సైబర్ సిటీ,రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు మహిళ అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సి.గోపయ్య ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు . ఈ సందర్భంగా సి.గోపయ్య మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసే విధంగా ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ బతుకమ్మ వేడుకల్లో రాజేంద్రనగర్, సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ లు ఎస్ రవిప్రసాద్,చంద్రశేఖర్,ఆర్ఆర్ జోన్ జిఎం అంజయ్య,ఎస్ఏఓలు ఎంపీ రవికుమార్,రవీందర్, సైబర్ సిటీ సర్కిల్ అకౌంట్ ఆఫీసర్(వ్యయం)మురళీ గౌడ్,రాజేంద్రనగర్ సర్కిల్ అకౌంట్ ఆఫీసర్ (వ్యయం) విజయలత,సైబర్‌సిటీ ఏడీఈ(వాణిజ్యం)ఎం.చరణ్, రాజేంద్రనగర్ సర్కిల్ ఏఓ(రెవెన్యూ) సైబర్ సిటీ సర్కిల్ ఏవో(రెవెన్యూ) నాగేశ్వరరెడ్డి,సైబర్‌సిటీ, రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాటేదాన్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం..

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం..





**రాజేంద్రనగర్,అక్టోబర్16 (సూర్యరేఖ)** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాటేదాన్‌లోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యకు అధిదేవత అయిన సరస్వతీ దేవి ఆశీస్సులతో పిల్లలు విద్యాభివృద్ధిలో రాణించాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారుల తల్లిదండ్రులు,భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు సోమ శ్రీనివాస్ గుప్తా,కోశాధికారి కొండా కృష్ణయ్య గుప్తా,వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాసులు గుప్తా,ఆర్యవైశ్య సంఘం పెద్దలు రంగ ప్రభాకర్ గుప్తా,వీరబొమ్మ లింగయ్య గుప్తా,సంఘం అధ్యక్షుడు చెవ్వ రవీందర్ గుప్తా,పొదుపు సంఘం అధ్యక్షుడు సరాబు అనంతం గుప్తా,కలకొండ రామలింగయ్య గుప్తా,కుంచకూరి పుల్లయ్య గుప్తా,సోమ అశోక్ గుప్తా,గుడిపల్లి శేఖర్ గుప్తా,మేడిశెట్టి రమేష్ గుప్తా, ఓరుగంటి మల్లేష్ గుప్తా, వనమాల సురేష్ గుప్తా, సంపత్ కుమార్ గుప్తా,చిగుళ్లపల్లి సత్యనారాయణగుప్తా,గంగోల వెంకటేష్ గుప్తా,గుడిపల్లి రవీందర్ గుప్తా,వలకొండ విజయకుమార్ గుప్తా,యల్లా బాలరాజ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ ఆలయంలో చండీ హోమంలో పాల్గొన్న నాతరిస్వామి దంపతులు

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..



**బెల్లంపల్లి,అక్టోబర్16(సూర్యరేఖ)**బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బంగారు మైసమ్మ ఆలయంలో శుక్రవారం శ్రీదుర్గామాత శరన్నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన చండీ హోమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరిస్వామి, సంధ్యారాణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనగా,కన్నాల గ్రామంతో పాటు బెల్లంపల్లి పట్టణానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కరెంట్ కోతలు ఎత్తివేయాలి..రైతుల పంటలను కాపాడాలి

బీజేపీ ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ ముట్టడి కొయ్యల ఏమాజి



**బెల్లంపల్లి,అక్టోబర్16(సూర్యరేఖ)** అప్రకటిత విద్యుత్ కోతలు,లోఓల్టేజీ సమస్యలతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని,విద్యుత్ మోటార్లు కాలిపోతూ రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు, జడ్పీటీసీల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది కొయ్యల ఏమాజి ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ కన్నెపల్లి మండల అధ్యక్షుడు ఆశన్న ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్‌ను ముట్టడించి ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కొయ్యల ఏమాజి హాజరై ప్రసంగించారు.రైతులకు 12 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. హైఓల్టేజీ,లోఓల్టేజీ సమస్యలతో పొలాల్లో మోటార్లు కాలిపోతున్నాయని,పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ కోతలు లేవని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను గుర్తించాలని సూచించారు. ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు లేకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ రైతుల సమస్యలపై దృష్టి సారించాలని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆశన్న,సీనియర్ నాయకులు బొల్లెడ్ల కేశవరెడ్డి,బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రామయ్యయాదవ్, గోవర్ధన్,జిల్లా కార్యదర్శి ఆకుల శంకర్,బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షుడు యుగంధర్,నాయకులు సురేష్, మల్లేష్,మహేందర్,డాగయా తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన్ గ్లోబల్ హాస్పిటల్ ఘనంగా బతుకమ్మ సంబరాలు..






**అందోల్ ప్రతినిధి,అక్టోబర్16 (సూర్యరేఖ)** ప్రాచీన్ గ్లోబల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. రంగు రంగుల పూలతో పువ్వులతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ ఆటలు,కోలాటం బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713